



## నాణ్యతా ప్రమాణాలు పాటించి మద్దతు ధర పొందండి

| నాణ్యతా ప్రమాణాలు | గరిష్ఠ శాతం | |
|---|---|---|
| | గ్రేడ్ ఎ రకం | సాధారణ రకం |
| తేమ | 17.00 | 17.00 |
| చెత్త, తాలు | 1.00 | 1.00 |
| మట్టి పెడ్డలు రాళ్లు | 1.00 | 1.00 |
| చెడిపోయిన,రంగు మారిన మొలకెత్తిన, పురుగు తిన్న ధాన్యం | 5.00 | 5.00 |
| పూర్తిగా తయారుకాని, ముడుచుకుపోయిన ధాన్యం | 3.00 | 3.00 |
| తక్కువ రకముల మిశ్రమం | 6.00 | - |

- మద్దతు ధర ఎ గ్రేడు రూ.2060, కామన్ రకం రూ.2040 లు
- రైతులు పండించిన వరి ధాన్యాన్ని శుభ్రపరిచి ఎండబెట్టి తీసుకురావాలి
- కిలో ధాన్యాన్ని శాంపిల్ గా కొనుగోలు కేంద్రంలో చూపి టోకెన్‌లో చూపిన తేదిన ధాన్యం తీసుకురావాలి
- తేమశాతం 17లోపు ఉండేలా చూసుకోవాలి
- వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద విన్నోవింగ్ ఫ్యాన్లతో శుభ్రం చేసుకోవచ్చు
- ధాన్యం తూకం వేసిన తర్వాత రైతులు రసీదు పొందాలి
- దళారులు ప్రలోభ పెడితే అధికారులకు తెలియపరచాలి

**వి. సుచిత్ర**
సెక్రటరీ & డిఎంఓ
వ్యవసాయ మార్కెట్ కమిటీ ములుగు





# వరంగల్ వార్త


వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

గురువారం11, మే, 2023 16 పేజీలు


# అలిసిపోతున్న చిట్‌ఫండ్ భాదితులు

- కాళ్లు అరిగేలా తిరుగుతున్నా చేతికిరాని చిట్టీలు
- సంవత్సరాలు గడుస్తున్నా భాదితులకు దక్కని న్యాయం
- కోర్టుల చుట్టూ తిరుగుతూ అలిసి పోతున్న సభ్యులు
- లక్షల రూపాయలు చెల్లించి రోడ్డున పడ్డ కుటుంబాలు

**వరంగల్ ప్రభాతవార్త :** ఉమ్మడి వరంగల్ జిల్లాలో మోసపోయిన చిట్‌ఫండ్ బాదితులకు సంవత్సరాలు గడుస్తున్నా చెల్లించిన చిట్టి డబ్బులు చేతికి రావడం లేదు. ఎన్నో ఆశలతో కూడబెట్టుకున్న డబ్బులు దొంగల పాలు కావడంతో దిక్కుతోచని స్థితిలో కొన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయి.






**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని వెంట వెంటనే మక్కలు కాంటాలు పెట్టించి గోదాంలకు పంపుతామని చెప్పినప్పటికీ ఆచరణలో అందుకు విరుద్ధంగా అమలు జరుగుతున్నది.





## వార్త 27వ వార్షికోత్సవ శుభాకాంక్షలు





ఎస్.కృష్ణ ఆదిత్య
కలెక్టర్ ములుగు



ఇలా త్రిపాఠి
అదనపు కలెక్టర్

ములుగు జిల్లాలో 7100 స్వయం సహాయక సంఘాలు, 355 గ్రామైక్య సంఘాలు, 9 మండల సమైక్య సంఘాలు, 1 జిల్లా సమైక్య, 2 నైబర్ హుడ్ సెంటర్లలో 71 వేల మంది సభ్యుల అభ్యున్నతికి సెర్ఫ్ సంస్థ గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాలు చేపడుతుంది.

2021-22 ఆర్థిక సంవత్సరానికి 2978 సంఘాలకు 150 కోట్ల బ్యాంకు లింకేజీ ఇప్పించడమైనది. 2022-23 సంవత్సరములో 186 కోట్ల రూపాయలు బ్యాంకు లింకేజీ ఇప్పించుటకు ప్రణాళిక రూపొందించాం.

2022-23 ఆర్థిక సంవత్సరానికి 2460 సభ్యులకు 30,60,49,550 ఇవ్వడం జరిగింది.

2021-22 ఆర్థిక సంవత్సరంలో 210085 నూతన జీవనోపాదులను గుర్తించి బ్యాంకు లింకేజీ మరియు శ్రీనిధి రుణాల ద్వారా చేయూతనివ్వడం, సంవత్సరంలో 3750 నూతన జీవనోపాదుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించడమైనది.

2021-22 ఆర్థిక సంవత్సరంలో 128 మందికి ప్రధానమంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి తయారీ సంస్థల క్రమబద్ధీకరణ పథకము కింద ఒక్కొక్కరికి 40,000 రుణము అందించడం జరిగింది.

2022-23 సంవత్సరములో వీరికి రెండు లక్షల నుండి 5 లక్షల వరకు పరిశ్రమను అభివృద్ధి చేసుకోవడానికి రెండో లోను అందించుటకు ప్రణాళికలు అందించడం జరిగింది.

గత యాసంగి సీజన్లో 35 పిపిసిలు ఏర్పాటు చేసి 8750 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర అందించడం జరిగింది. వానాకాలం 30 సెంటర్‌లను ప్రారంభించి పదివేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యము సేకరించుటకు ప్రణాళికలు రూపొందించడం జరిగింది.

జిల్లాలోని 9 మండలాల్లో ఈజిఎస్ పథకంలో 2022-23 కు 86,71 జాబు కార్డులు పొంది పనిచేయగా 21,28,225 పని దినాలు కల్పించినది. కూలీలకు వేతనాల రూపంలో రూ.45 కోట్ల 28 లక్షలు సామాగ్రి కూర్పునకు రూ.4 కోట్ల 37 లక్షలు చెల్లించనైనది.

హరితహారం లో ఈజీఎస్ 2022-23లో 10.20 లక్షల మొక్కలు నాటడం జరిగింది.

గిరి వికాసంలో భాగంగా 709 బోర్లు వేయించి 368 బోర్లకు కరెంటు సదుపాయం కల్పించడం జరిగింది.

స్వచ్ఛభారత్ మిషన్‌లో వ్యక్తిగత మరుగు దొడ్లు 35,356 నిర్మాణము, ఎస్టీ సబ్ ప్లాన్ కింద 316 మంది లబ్ధిదారులకు రూపాయలు 74.37 లక్షలు మంజూరు చేయనైనది.

**జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ములుగు జిల్లా**

# లారీల కోసం ఎదురుచూపులు



(మొదటి పేజీ తరువాయి..)

అందుకు కారణం ప్రభుత్వమే కాంటాలు పెట్టడానికి నాణ్యమైన గన్నీబస్తాలను సరఫరా చెయ్యాల్సిన పాలకులు పూర్తిగా చినిగిన, బొక్కలు పడిన, చీకిపోయిన బస్తాను పంపడం వల్ల ఇబ్బందులు మొదలయ్యాయి. ఒకవైపు అనుకోని వర్షాలు దీంతో రైతులు నిత్యం మొక్కజొన్న రాసులపై పట్టాలు కప్పి తడవ కుండా చూడాల్సి వస్తుంది .మరి కొందరు రైతులు కాంటాలు పెట్టి 12రోజులు అవుతున్నా, నేటికి లారీలు రాలేదు లోడింగ్ చేపట్టలేదు. దీంతో రైతులు రాత్రి పగలు బస్తాల కాడనే కాపాలా ఉండాల్సి వస్తుంది. దాదాపు మొక్కజొన్నలు 14శాతం లోపే ఉండటంతో రైతుల నుండి వత్తిడి పెరిగింది. కొందరి రైతులవ్వి 9శాతంలోపే ఉన్నాయి. కేవలం గన్నీ బస్తాలు చినిగిపోయి ఉండటం అబస్తాలోనే కాంటాలు పెట్టి లోడింగ్ చేసి లారీల ద్వారా ఎయంసి గూడూరుకు తరలించడం జరుగుతున్నది. కాని చినిగి పోయిఉన్న బస్తాలలో వచ్చిన మక్కలను తాము తీసుకోలేమని కిరికిరి పెట్టి దిగుమతి చేసుకోవడంలేదు. దీంతో లోడింగ్ అయిన లారీలు పోయినవి పోయినట్టే అక్కడే ఉండాల్సి వస్తున్నవి. దీంతో అ లారీలు రావు, ఇక్కడ కాంటాలు పెట్టిన మక్కలు పోవు, ఇందులో పూర్తి బాద్యత ప్రభుత్వానిదే రైతుల తప్పు ఏమిలేకపోయినా రైతులు ఇబ్బందులు పడుతున్నారు. గత 12రోజులుగా రైతులు నానా అవస్థలు పడుతుంటే జిల్లామంత్రికి, యంపికి, ఎమ్మెల్యేలు పట్టిపట్టనట్లుగా వ్యవహరిస్తున్న తీరుపై రైతులు నిరసన వ్యక్తంచేశారు. తాము అధికారులను ప్రశ్నించలేమని కాని ఓట్లకోసం వచ్చె ప్రజాప్రతినిదులనే అడుతున్నామని, గన్నీ బస్తావల్ల ఇబ్బందులు ఏర్పడితే ప్రజాప్రతినిదులుగా మీ బాద్యత లేదా అని రైతుల ప్రశ్నిస్తున్నారు. వర్షాలు వానాకాలం లాగా పడుతుంటే దీనినుండి రైతులను కాపాడటం కోసం వెంట వెంటనే తరలింపు జరిగితే రైతులకు నష్టం జరగదు. కాని అధికారులు ప్రజా ప్రతినిదులు పట్టించుకోకపోవడం వల్లనే లారీలలోని మక్కలు దిగుమతి కాకపోవడం దీంతో కొనుగోలు కేంద్రంలో కాంటాలు పెట్టిన మక్కలు లారీలకోసం ఎదురుచూడటమే జరుగుతుంది. ఇది ఇలా ఉండగా బయ్యారం మండలం వెంట్రాంపురం లోని కొనుగోలు కేంద్రంలో 12శాతంగా మ్యాచింగ్ రావడంతో కాంటాలు పెట్టి లారీలో గుడూరుకు తరలించారు అక్కడ శాతం చూస్తే 17శాతం వచ్చిందని దిగుమతి చేసుకోలేదు. అందుకు కారణం కొద్ది పాటి జల్లుపడినా తేడావస్తుంది దీనికి బాద్యులు అధికారులు కాంటాలు అయిన



వెంటనే లోడింగ్ చేస్తే ఈ తేడా రాదు. ఇక్కడ మాత్రం 12శాతమే ఉండటం వల్లనే కాంటాలు పెట్టారు. దీనికి తోడు 50కేజీల బస్తాకు హమాలీలకు, రూ25 నెట్‌కు ఒకరూపాయి లారీ డ్రైవరుకు ఒకరూపాయి రైతులు ఇచ్చుకోవాల్సి వస్తుంది. ఇంత ఇబ్బందులు పడుతున్నా, ఎవ్వరు స్పందించడంలేదని అందుకు12రోజులుగా కాంటాలు పెట్టిఎదురుచూస్తున్న మా మక్కలే నిదర్శనమని జగన్నాతండాకు చెందిన లక్‌పతి అనేరైతు తెలిపాడు.



# అలిసిపోతున్న చిట్‌ఫండ్ బాధితులు

(మొదటి పేజీ తరువాయి..)

కుటుంబాలను పిల్లలను వదిలి పోలీస్ స్టేషన్ చుట్టూ కోర్టుల చుట్టూ సంవత్సరాల కాలంగా తిరుగుతూ విసిగి వేసారి పోతున్నారు. చిట్‌ఫండ్ నిర్వాహనలోని చట్టాలు విదివిధానాలు యాజమాన్యాలకు రక్షణ కవచంగా మారుతుంటే సభ్యులు మాత్రం కార్యాలయాల చుట్టూ ప్రదిక్షనలు చేయాల్సి వస్తుంది. చెల్లించిన ప్రిమియం పూర్తి అయినా వడ్డీ లేక అసలు రాక ఏం జరుగుతుందో తెలియక అభద్రతా బావంలో సబ్యులు కాలం వెల్లదీస్తున్నారు. చిట్టీలు కట్టించిన మధ్యవర్థులు ఉండరూ కట్టించుకున్న యజమాన్యాలు అందుబాటులో ఉండక చిట్టీలు వేసిన పాపానికి భాధితులు చావో బతుకో తేల్చుకోలేక పోతున్నారు.

## చిట్టీలు వేయడమే పాపమా..

కడుపు చిన్నగ చేసుకుని కళ్లు పెద్దగా చేసుకుని పైసా పైసా కూడబెట్టుకుని కుటుంబ అవసరాల దృష్ట్యా మధ్యవర్థుల మాటలు నమ్మి లక్షల రూపాయల చిట్టీలు వేస్తే కొన్ని చిట్ ఫండ్ సంస్థలు బోర్డులు తిప్పేసరికి భాదితులు చావో రేవో తేల్చుకోలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చిట్‌ఫండ్ సంస్థల అధినేతలు చట్టాలలోని లొసుగులు అవకాశంగా మల్చుకుని బరితెగించి బెదిరింపులకు పాల్పడుతన్నారని వాపోతున్నారు. చిట్ ఫండ్ యజమాన్యాలపై ఎట్టకేలకు పోలీసులు కేసులు నమోదు చేస్తే ధన భలం రాజకీయ బలంతో చీటింగ్ కేసులను లెక్క చేస్తలేరని అంటున్నారు. చెల్లించిన చిట్టీ డబ్బుల ఇవ్వమని కార్యాలయాలకు వెల్లి నిలదీస్తే ప్రత్యేక వ్యక్తులతో దాడులకు పాల్పడుతున్నారని ఏం చేసుకుంటారో చేసుకొమ్మని బెదిరింపులకు దిగుతున్నారని అంటున్నారు. వేసిన చిట్టీ డబ్బులు రాకపోయేసరికి కొందరికి ఇండ్లల్లో శుభకార్యాలు నిలిచి పోయాయని మరి కొందరి ఇండ్లల్లో గొడవలకు దారి తీస్తున్నాయని కొన్నికుటుంబాలు రోడ్డున పడ్డాయని అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు నామమాత్రపు కేసులు పెట్టి చేతుల దులుపుకోవడం తప్ప నిందితులకు బెయిల్ రాకుండా అడ్డుకోక పోవడంతో చిట్‌ండ్ మాఫియాకు అడ్డూ అదుపు లేకుండా పోయిందని చిట్టీలు వేయమే పాపంగా మారిందని కన్నీరు పర్యంతం అవుతున్నారు.

## కఠినంగా శిక్షిస్తేనే న్యాయం:

గ్రేటర్ వరంగల్ పోలీస్ కమీషనర్ ఎవి. రంగనాథ్ ఇటీవల భూకబ్జాదారులపై కొరడా ఝులిపిన విధంగా చిట్‌ఫండ్ యజమాన్యాలపై సమగ్రా విచారణ జరిపి కఠినంగా శిక్షిస్తేనే సామాన్య సభ్యులకు న్యాయం జరుగుతుందని భాదితులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిట్‌ఫండ్ యజమానుల అరాచకాలు ఆగడాలు దాడులపై ప్రజాప్రతినిధులు ఎవ్వరూ నోరు విప్పడం లేదని భాదితులు నాయకులను ఆశ్రయించి న్యాయం చేయించాలని వేడుకుంటే వారు కనీసం స్పందిస్త లేరని పైగా ఇలాంటి సమస్యల్లోకి తమను లాగద్దని తప్పించుకునూ ప్రయత్నాలు చేస్తున్నారని అంటున్నారు. ప్రతి చిట్‌ఫండ్‌తో ఎవరో ఒకరు రాజకీయ నాయకునికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో సంభందాలు ఉండడం వలన ఒకరి ఏరియలో మరోక నాయకుడు పట్టించుకుంటలేడన్న వాదనలు బహిరంగానే వినిపిస్తున్నాయి. ఎవరో వస్తారని ఏదో చేస్తారని అభాగ్యులు సంత్సరాలుగా ఎదురు చూస్తున్నా జిల్లా భాద్యత కలిగిన యంత్రాంగం సైతం భాదితులవైపు బాసటగా నిలవలేని దయనీయ పరిస్థితులు చిట్‌ఫండ్ బాదితులు ఎదురుకుంటున్నారు.

# వినియోగదారుల ఫొరం ద్వారా సమస్యల సత్వర పరిష్కారం



మహబూబాబాద్, మే10, ప్రభాతవార్త

వినియోగదారుల హక్కుల ఫొరం ద్వారా సమస్యలు పరిష్కారం అవుతాయని జిల్లా సవిల్‌సప్లై అధికారి నర్సింగరావు, డిసిఐసి ఇంచార్జ్ వింజమూరి సుధాకర్‌లు తెలిపారు. బుధవారం వినియోగదారుల ధరఖాస్తులను స్వీకరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. నాగమల్ల శోభారాణి మార్చి నెలలో ఖమ్మంలోని టివిఎస్ షోరూం లో జూపిటర్ వాహనం కొనుగోలు చేయగా వారు 2022సంవత్సరానికి చెందిన వాహనాన్ని ఇచ్చి 2023వాహనానికి అయ్యే ధరను తీసుకోవడంతో ఆమె వినియోగదారుల ఫొరాన్ని ఆశ్రయించింది. విచారణ చేపట్టి బాధితురాలికి న్యాయం చేయడం జరిగిందన్నారు. తక్కువ సమయంలో సత్వర న్యాయం అందించడమే ద్యేయంగా పనిచేస్తున్నట్లు వారు పెర్కొన్నారు. వారి వెంట డిసిఐసి మెంబర్ జాన్ తదితరులు ఉన్నారు.

## ఐకెపి సెంటర్ల వద్ద వైఎస్సార్ టిపి ధర్నా

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడలోని కంఠాత్మకూర్, ధర్మారం గ్రామాలలో వైఎస్సార్ టిపి పరకాల నియోజక వర్గం ఇంచార్జ్ ఆముదాలపల్లి మల్లేశం గౌడ్ ఆద్వర్యంలో దర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అద్యక్షులు మారంరెడ్డి కౌటిల్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తడిసిన వరి దాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటల్లో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలనా న్నరు. మల్లేశం గౌడ్ మాట్లాడుతూ ఐకేపి సెంటర్లలో కనీస వసతులు కల్పించడం లేదని అన్నారు. దాన్యం తడవకుండా పరదాలను ఏర్పాటు చేయలేదన్నారు. గత రోజు కూడా వర్షం పడిందని పరదాలను ఏర్పాటు చేసి రైతులు నష్టపోకుండా చూడాలని వారు డిమాండ్ చేశారు. అంతే కాకుండా అకాల వర్షాలకు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అందిస్తున్న సహకారం నిజంగా నష్టపోయిన రైతులకు కాకుండా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు, వ్యవసాయం చేయని వారికి చెక్కులు వచ్చినట్టు ఆయన ఆరోపిస్తూ అధికారులు సర్వే చేసి నిజంగా పంట నష్టపోయిన వారి వివరాలను మాత్రమే పంపించాలని దీనికి పరకాల నియోజక వర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భాద్యత తీసుకోవాలన్నారు. పరకాల నియోజక వర్గంలో రైతుల పక్షాన వైఎస్సార్ టిపి పార్టీ పోరాడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ నాయకులు నాగవెళ్ళి రజినికాంత్, నడికూడ మండల అద్యక్షుడు జులుగూరి రమేష్, నియోజక వర్గ సమన్వయ సమితి సభ్యులు దండు సుధాకర్, నియోజక వర్గ సాంస్కృతిక కల అద్యక్షుడు గూడూరు మహేందర్, కౌకొండ గ్రామ అద్యక్షుడు చుక్క రవి తదితరులు పాల్గొన్నారు.

## టార్పాలిన్‌లను అందుబాటులో ఉంచుకోవాలి

### మ్యాచ్చుర్ కొంత ఎక్కువ ఉన్నా కొనాలని .

### నడికూడ పల్లె ప్రకృతి వనం సందర్శించి అసంతృప్తి .

నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలం కేంద్ర ంలోని ఐకెపి, సొసైటి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను జాయింట్ కలెక్టర్ జి. సంధ్యా రాణి బుదవారం ఆకస్మిక తనిఖీ చేశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోళ్ళను త్వరతగతిన చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రంలోటార్పాలిన్‌లను అందుబాటులో ఉండేలా చూడాలని సెంటర్ నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. మిల్లర్లు బస్తాకు 5 నుండి 7 కిలోల వరకు తరుగు తీస్తున్నారని అక్కడున్న రైతులు తెలపగా ఎక్కువ తరుగు తీస్తున్న మిల్లర్లపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. రైతులు కూడా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే దాన్యాన్ని తాలు లేకుండా నాణ్యతతో తీసుకువచ్చి మద్దతు ధర పొందాలన్నారు. కౌలు రైతుల వివరాలు తీసుకొని వారి ఖాతాలోనే డబ్బులు పడేలా చూడాలని వ్యవసాయ అధికారు లకు తెలిపారు. దాన్యం మ్యాచ్చుర్ ఒకటి రెండు శాతం ఎక్కువ ఉన్నా కొనాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. మొలకెత్తిన దాన్యాన్ని తీసుకోవాలనే ఆదేశాలు లేవన్నారు. నడికూడలోని పల్లె ప్రకృతి వనాన్ని జాయింట్ కలెక్టర్ సందర్శించి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రకృతి వనాన్ని సరిగా నిర్వహించడం లేదని పల్లె ప్రకృతి వనాలపై పాలకులు, అధికారులు నిర్లక్ష్యం చేయవద్దన్నారు. వీరితో పాటు ఎంపిడిఓ రాజేంద్రప్రసాద్, ఎమ్మార్వో మహేందర్, ఎంపిఓ అఫ జల్, సొసైటి చైర్మన్ లింగమూర్తి, స్థానిక సర్పంచ్ ఊర రవిందర్‌రావు, సెంటర్ నిర్వాహకులు ఉన్నారు.

# బానిసలకంటే దారుణంగా పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి

రాయపర్తి, మే 10, ప్రభాతవార్త
తెలంగాణాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పరిస్థితి బానిసల కంటే దారుణంగా తయారైందని వారితో గొడ్డు చాకిరీ చేయించుకుంటున్న ప్రభుత్వం వారి హక్కులను రక్షించడంలో మాత్రం విఫలమైందని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ గత 14 రోజులుగా జీపీఎస్‌లు సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు ఐనా లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నాం. వెంటనే వారిని రెగ్యూలర్ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. కేవలం జీపీఎస్‌ల కష్టంతోనే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీలకు 79 అవార్డులు వచ్చాయనే విషయాన్ని మర్చి పోకూడదని వారి సర్వీసులను రెగ్యూలర్ (పర్మినెంట్) చేయకుండా ఉద్యోగాల నుండి తీసేస్తామని అనడం సమంజసం కాదు వారికి మీరిచ్చే రివార్డు ఇదేనా అన్నారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని కాంగ్రెస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి బాబు, ఎస్సీ విభాగం మండల కో కన్వీనర్లు బంగారు సదానందం, ఎర్ర శ్రీకాంత్‌లు, సీనియర్ బీసీ నాయకులు శివరాత్రి వెంకటనర్సు తదితరులు పాల్గొన్నారు.



# నేరాలు-దారుణాలు



## హసన్‌పర్తి మండల పరిధిలో 8మంది పేకాల రాయుల్లు అరెస్ట్

హసన్‌పర్తి ప్రభాతవార్త మే 10:
గ్రేటర్ వరంగల్ హసన్‌పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న 8మందిని అరెస్ట్ చేసి 5690 నగదును, ప్లేయింగ్ కార్డ్స్‌ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు స్టేషన్ హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. ఈ సందర్భంలో ఆయన మాట్లాడుతూ దేవన్నపేట శివారులోని గ్రామ చివరలో ముందస్తు సమాచారం మేరకు పేకాట ఆడుతున్న వెన్నపు రెడ్డి రాయపు రెడ్డి, సూరం రవిందర్ రెడ్డి, సూరం మల్లా రెడ్డి, చీకటి చేరాలు, వెన్నపు రెడ్డి ప్రభాకర్ రెడ్డి, అయ్యాల ప్రభాకర్ రెడ్డి, సూరం మోహన్ రెడ్డి, సూరం రమేశ్ రెడ్డి ఎనిమిది మందిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా : వ్యక్తి మృతి

మహాముత్తారం, మే 10, ప్రభాతవార్త
మహాముత్తారం మండలంలోని బోర్లగూడెం గాజరాంపల్లి గ్రామాల మధ్యలో ట్రాక్టర్ బోల్తాపడి ఒకరు మృతి చెందిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది. గాజరాంపల్లి గ్రామానికి చెందిన గాదె లక్ష్మయ్య(48) వ్యక్తిగా తెలిపారు. సంఘటన స్థలం వద్ద కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. కాగా ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియరాలేదు.



## చేపల వేటకు వెళ్లి ఒకరు మృతి

ఐనవోలు ప్రభాతవార్త మే 10:
చేపల వేటకు వెళ్లి ప్రమాదావాశాత్తు చెరువులో పడి ఒకరు మృతి చెందిన సంఘటన మండలంలోని పంథిని గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై గుగులోతు వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం పంథిని గ్రామానికి చెందిన ఉప్పరి సాయిబాబు (38) సంవత్సరాలు కడారి చెరువుకు చేపల వేటకు వెళ్లి చేపలు పడుతున్న క్రమంలో అతనికి వల చిక్కుకుని మృతి చెందాడు. తక్షణమే తోటి సహచరులు పోలీసులకు సమాచారం అందించగా హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని శవ పంచనామా నిర్వహించి పోస్టు మార్టం నిమిత్తం హస్పత్రికి తరలించారు. మృతుని భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతునికి ఒక కూతురు ఒక కుమారుడు ఉన్నారు.



## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు

ఎల్కతుర్తి ఎస్సై జె.పరమేష్
ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10:
ఎల్కతుర్తి మండలం లోని పెంచికల పేట సమీపంలో అక్రమ ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను వ ు ు ం ా ు సమాచారంతో పట్టు కున్నట్టు ఎల్కతుర్తి ఎస్సై జె.పరమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ బుధవారం ఉదయం 6గంటల ప్రాంతంలో పిసిలు పెంచికల పేట గ్రామంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పెంచికల పేట క్రాస్ రోడ్డు వద్ద హుజురాబాద్ నుండి వస్తున్న ఇసుక ట్రాక్టర్‌ను ఆపి విచారణ చేయగా ట్రాక్టర్‌కు ఎలాంటి వామన పత్రాలు లేనందున ఇసుక లోడుతో స్టేషన్‌కు ట్రాక్టర్‌ను తరలించి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. క్రమంలో ఎఎస్సై, కానిస్టేబుల్ రాజయ్య ఉన్నారు.



## గ్రామీణ క్రీడా పోటీల నిర్వాహానపై సమావేశం



భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 10:
మండల కేంద్రంలో గ్రామీణ క్రీడా పోటీల నిర్వాహానపై సమావేశం బుధవారం ఎంపిడివో ఎల్ బాస్కర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎంపిపి జక్కుల అనిత రమేశ్, జడ్పిటిసి వంగ రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీన స్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు సిఎం కెసిఆర్ ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేశారని అన్నారు. ప్రతిభ కలిగిన క్రీడాకారులు పాల్గొని తమ సత్తాను చాటాలని రాష్ట్ర స్థాయిలో ఎదిగి దేశ స్థాయిలో గుర్తింపు తెచ్చుకోవాలని కోరారు. క్రీడా ప్రాంగణాల్లో ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ శాఖకు సంబంధించిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యుత్కృష్ట సేవ పథకం అందుకున్న ముల్కనూర్ పోలీస్

భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 10:





మండల కేంద్రంలోని ముల్కనూర్ పోలీస్ వెంకన్న అత్యుత్కృష్ట సేవ పథకం హైద్రాబాద్‌లో రాష్ట్ర హోం మినిష్టర్ చేతుల మీదుగా అందుకున్నారు. మహదేవ్‌పూర్‌లో అత్యుత్తమ సేవలు అందించినందుకు ఈ గౌరవ ప్రదమైన సెంట్రల్ అత్యుత్కృష్ట సేవ పథకం దక్కినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి సిఐ ప్రవీణ్, ముల్కనూర్ ఎస్సై మహేందర్, ఎఎస్సై సంపత్, రాజిరెడ్డి, తిరుపతి, మల్లేశం, మోహన్ హోంగార్డ్ భగవాన్, రవి తదితర పోలీసులు అభినందించారు.

## పోలీస్ అధికారులకు మంత్రి చేతుల మీదుగా పథకాలు

మామునూర్ ప్రభాతవార్త మే 10:
హైద్రాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో ప్రకటించిన 2022 సంవత్సరానికి సంబందించిన పోలీస్ పథకాల ప్రదానోత్సవంలో భాగంగా రాష్ట్ర హోంశాఖ మంత్రి మహ్మూద్ అలీ చేతుల మీదుగా గౌరవ డిజిపి సమక్షంలో నిర్వహించారు. అందులో భాగంగా నాలుగో బెటాలియన్ మామునూర్ క్యాంప్ వరంగల్‌కు చెందిన అసిస్టెంట్ కమాండెంట్ బి.వేణుగోపాల్ రెడ్డికి ఉత్తమ సేవా పథకం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ కె.దయాశీలకు అతి ఉత్కృష్ట సేవా పథకం, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ ఎస్.నాగేశ్వర్ రావులు ఉత్తమ సేవా పథకంలు స్వీకరించారు. పథకాలు అందుకున్న నాలుగో బెటాలియన్ పోలీసులకు కమాండెంట్ శ్రీమతి సంధ్యా శర్మ ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నాలుగో బెటాలియన్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరిదాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నడికూడ,ప్రభాతవార్త:
నడికూడ మండలంలోని ముస్త్యాలపల్లి గ్రామంలో ఐకేపి ఆద్వర్యంలో వరి దాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమయింది.బీఆర్ఎస్ నాయకులు బొట్ల రవి,ఉప సర్పంచ్ రఘునాధాచారి పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి మోసపోవద్దని వారు తెలిపారు.దాన్యాన్ని కల్లాల వద్ద ఆరబోసుకొని తేమ లేకుండా కేంద్రానికి తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఏ విమల,వీఓ అధ్యక్షురాలు బొట్ల రజిత,వార్డు సభ్యులు,గ్రామ నాయకులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ జీపీఏను సాధించిన పెరికేడ్ విద్యార్థి

రాయపర్తి, మే 10, ప్రభాతవార్త



మండలంలోని పెరికేడ్ జడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న కొండ హాసిని పదవ తరగతి పరీక్షల్లో 9.5 జీపీఏ సాధించి మండలంలోనే రెండవ అత్యధిక మార్కులు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మండల నోడల్ అధికారి గారే కృష్ణమూర్తి తెలిపారు.

## ఎల్కతుర్తి బస్‌స్టాండ్‌లో గుర్తుతెలియని శవం

ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10:
మండల కేంద్రంలోని స్థానిక బస్‌స్టాండ్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు స్థానిక ప్రజలు తెలిపారు, సమాచారం తెలుసుకున్న స్థానికి సిఐ.ప్రవీణ్, ఎస్సై జె.పరమేశ్ ఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం హస్పత్రికి తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్ పెళ్ళి రోజు వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:
తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సెల్ మండల అధ్యక్షులు కోయడ మురళి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, నుస్తులాపూర్ సర్పంచ్ రావుల రమేష్ వరలక్ష్మి పెళ్ళి రోజు సందర్భంగా వారిని శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్‌డి. తాజుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పింగిళి నరేందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పెట్టం రమేష్, మండల కోశాధికారి నార్ల అశోక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి వంగల శ్రీనివాస్ రెడ్డి, నాయకులు నూనె రమేష్, పారునంది జలపతి, రొడ్డ రమేష్, కొమ్ము సంపత్, దప్పు తిరుపతి, మేకల సునీల్, ఎనగందుల నరేష్, నక్క ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.




## అనాథలు, వృద్ధులకు పండ్లు పంపిణీ

భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త




భూపాలపల్లి ఏరియాలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకుడు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు గ్రహీత, బెస్ట్ సిటిజన్ ఆఫ్ ఇండియా అవార్డు గ్రహీత బత్తుల వెంకటేశ్వర్లు పుట్టిన రోజు సందర్భంగా బుధవారం పట్టణంలోని అనాధ పిల్లలకు, వృద్ధులకు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అంతకుముందు టీబీజీకేఎస్ స్టీరింగ్ కమిటీ మెంబర్ బత్తుల వెంకటేశ్వర్లు పుట్టిన రోజును పురస్కరించుకొని కేటికే 8వ గని ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జగత్‌రావు, గడిపె చక్రపాణి, రాంచందర్, మాతంగి రమేష్, రాజేందర్, శ్రీకాంత్, సుద్దాల సతీష్, పాష, అప్పం రాములు, కనగంటి సత్తయ్య, శ్రీనివాస్, జ్ఞానేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి ఆశీష్షులు ప్రజలపై ఉండాలి..

**-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గడ్డం వివేక్**

**-బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

మల్హర్‌రావు, మే 10, ప్రభాతవార్త



మండలకేంద్రమైన తాడిచర్లలోని ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మ తల్లి ఆలయ ఆవరణలో రెండు రోజులుగా జరుగుతున్న పెద్దమ్మ తల్లి బోనాల జాతరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి వివేక్ వెంకటస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బుధవారం హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ముదిరాజ్ కులస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు బిజెపి నాయకులకు డప్పు చప్పుళ్లతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పెద్దమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్ర ప్రజలు, మంథని నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు వివేక్ వెంకటస్వామిని, చంద్రుపట్ల సునీల్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బిజెపి పార్టీలో పలువురు యువకులు రాష్ట్ర నాయకులు సునీల్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో వారివెంట బిఎస్ఎ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, పెద్దపల్లి పార్లమెంట్ ఐటి సెల్ కన్వీనర్ భామారపు సంపత్, మండల ఉపాధ్యక్షుడు వేముల సంపత్, అంగజాల సంజీవ్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఎస్‌కే నిషాన్ పాషా, సీనియర్ నాయకులు గసనవేన రాజయ్య, నేరేడుకొమ్ము సుగుణాకర్, చందు, అశోక్, దేవనవేన దేవేందర్, కార్యకర్తలు, ముదిరాజ్ కులస్థులు, ఆలయ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



# గిరిజనులు ఆర్థికంగా ఎదగాలి..

**-నాబార్డు రీజనల్ జనరల్ మేనేజర్ ఉషా**

మహాముత్తారం, మే 10, ప్రభాతవార్త

గిరిజనులు నాబార్డు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని నాబార్డు తెలంగాణ రీజినల్ జనరల్ మేనేజర్ ఉషా పి.టీ అన్నారు. మహముత్తారం మండలంలోని బోర్లగూడెంలో సమగ్ర గిరిజన అభివృద్ధి పథకం(మా తోట) పథకాన్ని నాబార్డు ఆర్థిక సహకారంతో పార్స్ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా జీవనోపాధి కింద ఒకరికి కిరాణ షాప్, మరొకరికి మేకలను అందజేశారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ..ఈపథకాన్ని విజయవంతంగా ముందుకు తీసుకెళ్లాలని, దీనికి మీ అందరి సహకారం ఉండాలని రైతులకు సూచించారు. అందరికీ పార్స్ సంస్థ ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు. అంతకుముందు జిల్లా ఎల్‌డిఎం తిరుపతి, జడ్పీటీసీ శారధ, రేగులగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, మండల వ్యవసాయాధికారి సతీష్, ఏఈఓ అస్మా,




వ్యవసాయాధికారి విజయ్ భాస్కర్, జిల్లా ఉద్యానవన అధికారి సంజీవరావు మాట్లాడారు. పండ్ల తోటలతో పాటు పామాయిల్ తోటలను పెంచుకోవాలని సూచించారు. అలాగే వాతావరణ నిర్ధారణ పథకంలో భాగంగా పండిస్తున్న కూరగాయాల ప్రదర్శనను సందర్శించారు. ఈకార్యక్రమంలో నాబార్డు ఏజీఎం ఎల్.చంద్రశేఖర్, డిడిఎం రవి చైతన్య, డిపెహెచ్ఓ రమేష్, తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్, పార్స్ సీఈఓ కూరెళ్ల నర్సింహా చారి, సిబ్బంది పోలోజు నర్సింహా చారి, పల్లగొర్ల యాదగిరి, రాజేష్, వన సమాఖ్య ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస్, టిడిఎఫ్ అధ్యక్షుడు మహేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో మండల టాపర్‌గా ఆదర్శ

కాటారం, మే 10, ప్రభాతవార్త



పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో మండల టాపర్‌గా ఆదర్శ హైస్కూల్ నిలిచింది. ఆదర్శ హైస్కూల్ విద్యార్థి యశ్వంత్ 10జిపిఏతో మండల టాపర్‌గా నిలిచాడు. దాక్షాయని 9.8, శ్రీచరణ్ 9.8, శివకుమార్ 9.7, తులసి 9.5, శివ 9.5లతో పాటు 9జిపిఏ పైగా పదిమంది విద్యార్థులు సాధించారు. 100%ఉత్తీర్ణతతో పాటు మండల టాపర్‌గా విద్యార్థులు నిలవడం పట్ల ఆదర్శ విద్యాసంస్థల ఛైర్మన్ జనగామ కరుణాకర్ రావు, కరస్పాండెంట్ జనగామ కార్తీక్ రావు, ప్రిన్సిపల్ కృపితలు హర్షం వ్యక్తం చేసి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు.

## పది ఫలితాల్లో శ్రీ నేతాజీ విద్యార్థుల ప్రభంజనం

గణపురం, మే 10, ప్రభాతవార్త



మండలంలోని బస్వారాజుపల్లిలోని శ్రీ నేతాజీ హైస్కూల్ విద్యార్థులు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించిన పది ఫలితాల్లో ఏ.సహన 9.7/10జిపిఏ, పది మందికి పైగా విద్యార్థులు 9.0/10జిపిఏతో పాటు మండలంలో 100%ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. పాఠశాల కరస్పాండెంట్ ఉడత సాంభయ్య అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, తల్లిదండ్రులను పుష్పగుచ్ఛంతో సత్కరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు

**-కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్**

మహాముత్తారం, మే 10, ప్రభాతవార్త

రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దని మహాముత్తారం తహశీల్దార్ మొగిలి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మహాముత్తారం మండలకేంద్రంలో గిరిజన సహకారం సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..రైతు నేరుగా వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద పోసి మద్దతు ధర పొందాలని అన్నారు. రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కావున రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏగ్రేడ్‌కు 2060, సిగ్రేడ్‌కు 2040మద్దతు ధర ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో జీసీసీ మేనేజర్ హరిలాల్, జడ్పీటీసీ ఎల్.శారధ, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, ఎంపిటీసీ శ్రీపతి సురేష్, ఏఈఓ పుష్పలత, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, జీసీసీ సేల్స్ ఉమెన్ గావిడి పద్మ-రాజయ్య, రైతులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శులకు బిజెపి అండగా ఉంటుంది

**-మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**-బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

కాటారం, మే 10, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందర 13రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎంపి గడ్డం వివేక్ వెంకటస్వామి, బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి మద్దతు ప్రకటించారు. అనంతరం వారు మాట్లాడారు. గతంలో సిఎం కేసిఆర్ ఇచ్చిన హామీని నెరవేర్చాలని, జూనియర్



పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్నప్పటికీ విధుల్లో చేరకపోతే తొలగిస్తామని బెదిరింపులకు గురి చేస్తు ఊరుకునే ప్రసక్తే లేదని, బిజెపి వారికి అండగా ఉంటుందని ఎట్టి పరిస్థితుల్లో భయపడొద్దని అన్నారు. న్యాయమైన డిమాండ్‌లను నెరవేర్చాల్సింది పోయి బెదిరించడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌లను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, బిఎస్ఎ నియోజకవర్గ ఇంచార్జ్ చిలువేరి సతీష్, పెద్దపల్లి పార్లమెంట్ ఐటీసెల్ కన్వీనర్ భీమారపు సంపత్, మహాముత్తారం మండల అధ్యక్షుడు పిలుమరి సంపత్, జిల్లా మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి ఉడుముల విజయ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బండం మల్లారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నడిగోటి శ్రీవాణి, సీనియర్ నాయకులు మెరుగు సౌజన్య, బొంతల రవికుమార్, ఎడ్ల సదాశివ్, పూర్ణచందర్, కోరబోయిన మల్లిఖార్జున్, బూడిద తిరుపతి, బొడ్డు శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు భద్రతా చర్యలు ముమ్మరం చేయాలి

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*
రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రతా చర్యలు ముమ్మరం చేయడంతో పాటు భద్రత ప్రమాణాలను పకడ్బంధీగా అమలు చేయాలని సీపీ ఏవి రంగనాథ్ ఆదేశించారు. బుధవారం హనుమకొండ కలెక్టరేట్ కార్యాలయంలో సమావేశ మందిరంలో హనుమకొండ కలెక్టర్ సిక్తాపట్నాయక్, వరంగల్ కలెక్టర్ ప్రవీణ్య, జనగాం కలెక్టర్ శివలింగయ్యలతో పాటు రవాణా, పోలీస్, నేషనల్, హైవేస్, ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్, ఇంజనీరింగ్, మున్సిపాలిటి, ఆర్టీసీ శాఖ అధికారులతో రోడ్డు భద్రత సమావేశం 2023లో సమావేశం నిర్వహించి వివిధ అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా తొలుత అడీషనల్ డీసీపీ పుష్పరెడ్డి మాట్లాడుతూ గత మూడేళ్లలో జరిగిన రోడ్డు ప్రమాదాలపై, జరిగిన సంఘటనలపై కులంకుశంగా కారణాలను పవర్ పాయింట్, ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం సీపీ మాట్లాడుతూ జిల్లాలో పలు రహదారులపై జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు జిల్లా స్థాయి కమిటీ ఆయా శాఖల ద్వారా మరింత పటిష్టంగా ప్రణాళిక బద్ధంగా చర్యలు రూపొందించాలని ఆదేశించారు. ప్రమాదాల సంఖ్య మృతుల సంఖ్య ఆధారంగా యాక్సిడెంట్ జోన్‌లను



నిర్ధారించడం జరుతుందన్నారు. జిల్లాలో నానాటికి ప్రమాదాలు పెరగడం పట్ల ఆందోళన వెలుబుచ్చారు. ఏటా రోడ్డు ప్రమాదాల సంఖ్య పెరుగుతుండడంతో పాటు క్షతగాత్రులు మృత్యువాత పడుతుండడం బాధాకరమని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగు చర్యలతు పాటు ప్రతి ఒక్కరు కూడా రోడ్డు నిబంధనలు తుచా తప్పక పాటిస్తే ప్రమాదాలు నివారించడంతో పాటు ఆ కుటుంబాలు రోడ్డున పడకుండా నివారించగలిగాన వారమవుతామని అన్నారు. అలాగే ప్రమాదాలకు ముఖ్య కారణంగా ఉన్న అంశాలపై దృష్టిని సారించాలన్నారు. నేషనల్ హైవేస్ ఆధ్వర్యంలో అవసరమైన మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధించిన పనులు చేపట్టాలన్నారు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న హోటల్ దాబాలో వ్యవసాయ పొలాల గట్లు, ఇరుకు రోడ్లు, నాణ్యత లేని రోడ్లు తదితర అంశాలతో పాటు ముఖ్య జంక్షన్ల అభివృద్ధి, ఆయా ప్రాంతాలలో సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదానికి ప్రధాన కారణాలు అధికంగా మలుపులు ఉండడం ప్రమాద హెచ్చరికలు, స్పీడ్ నియంత్రణ సూచికలు, స్పీడ్ బ్రేకర్లు అవసరమైన చోట లేకపోవడం యూటర్న్ మలుపులు కనిపించకపోవడం, డ్రైవర్ల తప్పిదాలు అతివేగం, డ్రంక్ అండ్ డ్రైవ్ హెల్మెట్ పెట్టుకోకపోవడం వంటివని అన్నారు. రోడ్డు భద్రత పరికరాలు ఏర్పాటుకు అనుకూలంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలను నివారించే దిశగా ప్రజ ప్రాణాలను కాపాడేందుకు దోహదపడాలన్నారు. ఈ సమావేశంలో డీఆర్వో వాసుచంద్ర, డీఎహెచ్‌వో సాంబశివరావు, నేషనల్ హైవే అధికారి జీఎం నౌకా, రోడ్డు ట్రాన్స్‌పోర్టు అధికారిణి ఆఫ్రీస్ సిద్ధిక్ తదితరులు పాల్గొన్నారు.

# మిమ్ములను మీరు అర్థం చేసుకోండి

**-న్యాక్ మాజీ డైరెక్టర్**

**ఆచార్య వి.శివలింగప్రసాద్**

*ఎడ్యుకేషన్ కేయూ, మే10 ప్రభాతవార్త :*
మిమ్ములను మీరు అర్థం చేసుకోండి అని నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రడిషన్ కౌన్సిల్ (న్యాక్) మాజీ డైరెక్టర్ ఆచార్య వి.శివలింగప్రసాద్ అన్నారు. విశ్వవిద్యాలయ గణిత శాస్త్ర విభాగాల్లో డీన్‌లు, విభాగాధిపతిలు, పాఠ్యప్రణాళిక అధ్యక్షులు ప్రిన్సిపాల్‌లు, అధికారులతో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా విచ్చేసి స్టాఫ్ ఎంగేజ్మెంట్ ఇన్ ఇన్సిట్యూషనల్ పెర్ఫార్మన్స్ అప్రైసల్ ఎ ఫ్యూగైడెన్స్ అనే అంశంపై ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు.



ఈనెల 25, 26, 27తేదీలలో న్యాక్ పీర్ టీం రాక నేపథ్యంలో మనం చేయాల్సిన పనులను ప్రజంటేషన్‌లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. క్షేత్రస్థాయిలో మన దగ్గర ఉన్న సమచారానికి , మనం పంపించిన రిపోర్టుల మధ్య సమన్వయం ఉండాలన్నారు. 70శాతం స్కోర్ గుణాత్మక 30శాతం స్కోర్ పరిమాణాత్మక డేటాకు ఉండగా వీటిమధ్య సమన్వయం ఉండాలన్నారు. పనితీరు మూల్యాంకనం విషయంలో అనుసరించ వలసిన వ్యూహాలను వివరించారు. ముఖ్యంగా వసతిగృహాల నిర్వహణ, గ్రంథాలయ నిర్వహణలో ఎటువంటి మౌళిక సదుపాయాలు, స్పష్టమైన సమాచారంతో సిద్దంగా ఉండాలన్నారు. ప్రతీ ఒక్క విభాగ అధిపతికి అధికారికి సెల్ఫ్ స్టడీ రిపోర్ట్‌పై స్పష్టమైన సంపూర్ణ అవగాహన ఉండాలన్నారు. వైస్‌ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మాట్లాడుతూ విభాగాల వారిగా మరొకసారి రిపోర్టులను పునః పరిశీలించుకోవలన్నారు. అన్నిరకాలుగా సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.నరసింహా చారి పాల్గొనగా అధ్యాపకులు వేసిన ప్రశ్నలు, సందేహాలకు ఆచార్య విఎస్.ప్రసాద్ నివృత్తి చేశారు.

# యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులందరినీ రెగ్యులరైజ్ చేయాలి




*ఎడ్యుకేషన్ కేయూ, మే10 ప్రభాతవార్త :*
తెలంగాణ రాష్ట్రంలో 12విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని చెప్పి బుధవారం కేయూ పరిపాలన భవనం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేయూ కాంట్రాక్టు లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్‌కుమార్ లోధ్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12విశ్వవిద్యాలయాలలో పనిచేస్తున్న 1335మంది కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం 2015సంవత్సరంలో యూనివర్శిటీ కాంట్రాక్టు అధ్యాపకులను రెగ్యులరైజ్‌కు సంబంధించిన పూర్తి వివరాలను సర్క్యులర్ రూపంలో తీసుకోవడం జరిగింది కానీ ఈరోజు వరకు కూడా రెగ్యులరేషన్ కాకపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులను అందరిని రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కాంట్రాక్టు అధ్యాపకులు డా.భిక్షపతి, డా.కనకయ్య, డా.కె.మధుకర్‌రావు, డా.సాదురాజేష్, డా.నాగేశ్వరరావు, డా.సదాశివ, డా.రాధిక, డా.మంతిని శంకర్, డా.బివి.గోపినాథ్, డా.నరసింహులు, డా.వెంకటేశ్వర్లు, గడ్డం కృష్ణ, చిర్రరాజు, రాజేశ్వరి, డా.సతీష్, డా.రవీందర్, డా.లక్ష్మారెడ్డి, రవికుమార్, కవిత, వినుత, కల్పన, ప్రియాంక, శ్రీదేవి, మంజుల, శ్రీలక్ష్మి, నాగయ్య, చందులాల్, సంగీత్‌కుమార్, సుజాత, భాగ్య, విద్యాసాగర్, సాంబశివరావు, ప్రసన్న, స్వప్న, సౌజన్య, రామచందర్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.




## మహిళా రెజ్లర్లపై వేధింపులకు గురి చేసిన బిజెపి ఎంపి

**బ్రిజ్‌భూషన్ వెంటనే అరెస్టు చేయాలి**

*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*



తమపై లైంగిక దాడులకు పాల్పడుతున్న బిజెపి ఎంపి బ్రిజ్ భూషన్ చరణ్‌సింగ్‌ను కఠినంగా శిక్షించాలని మహిళా రెజ్లర్లు గత నాలుగు నెలల నుండి దర్నా చేస్తున్నప్పటికీ ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్‌సింగ్‌ను అరెస్టు చేయకపోవడం సిగ్గుచేటని ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సీపీఐ జిల్లా కార్యదర్శి కే.బిక్షపతి విమర్శించారు. మహిళా రెస్లర్లకు మద్దతుగా భారత జాతీయ మహిళా సమాఖ్య ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం హనుమకొండ జిల్లా సమితి ఆధ్వర్యంలో హనుమకొండలోని అంబేద్కర్ వద్ద సంకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్ఎఫ్ఐడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, సిపిఐ జిల్లా కార్యదర్శి కే. బిక్షపతి పాల్గొని మాట్లాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్‌పై పోలీసులచే దాడులు చేయిస్తూ భయబ్రాంతకు గురి చేస్తున్న బిజెపి ప్రభుత్వానిక మహిళలు తగిన బుద్ది చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా అ ధ్యక్షురాలు కోరపల్లి జ్యోతి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాసమల్ల దీనా, జిల్లా ప్రధాన కార్యదర్శి మంచాల రమాదేవి, యాస్మిన్, లక్ష్మి, ఏ.పుష్ప, ఏ, రజిత, ఎస్, శ్రీలత, సమీనా, ఎం. శోభారాణి, వీ.రాధా, ఎం.పద్మ, కే.సుగుణ, మమత పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజల్లో క్రీడా నైపుణ్యాన్ని తీర్చిదిద్దాలి

*పర్వతగిరి, మే 10, ప్రభాతవార్త*
గ్రామీణ ప్రాంతాలలో ఉన్న వారి క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం సీఎంకప్ క్రీడోత్సవాలు నిర్వహిస్తున్నదని డీఆర్డిఏ పీడీ సంపత్‌రావు అన్నారు. సర్పంచ్‌లు కార్యదర్శులు తప్పనిసరిగా మహిళలను పురుషులను మంచి క్రీడా కారులను ఎంపిక చేసి జట్లు పంపాలని ఆయన అన్నారు. ఈ నెల 15 నుండి 17 వరకు మండల స్థాయి క్రీడోత్సవాలు నిర్వహించబడుతాయని ఆయన అన్నారు. తదుపరి జిల్లా స్థాయి రాష్ట్ర స్థాయిలో కూడా నిర్వహించబడుతాయని ఆయన తెలిపారు. బుధవారం పర్వతగిరి మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సీఎం కప్ సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కమలాపంతులు అధ్యక్షతన వహించగా జిల్లా కోఆప్టేడ్ సభ్యులు మహ్మద్ సర్వర్, తహసీల్దార్ కూమీ స్థానిక సర్పంచ్ మాలతి సోమశ్వరరావు, ఎంపిడివో సంతోష్‌కుమార్, ఎంపివో శ్రీనివాస్, నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి ఐఎన్ఐ యాదగిరి సర్పంచ్‌లు ఎంపిటిసిలు, కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పది ఫలితాల్లో బాలికలదే పైచేయి



నల్లబెల్లి, మే 10, ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో బాలికలే తమ హవా కొనసాగించారు. మొత్తం మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసించిన బాలబాలికలు 391 మంది పరీక్షలు హాజరుకాగా 373 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి మొత్తంగా 95.39 శాతం సాధించినట్లు మండల విద్యాధికారి చదువుల సత్యనారాయణ పేర్కొన్నారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల నల్లబెల్లికి సంబందించిన విద్యార్థులు 42మంది పరీక్షకు హాజరు కాగా 41మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇందులో 9.8 అత్యధికంగా మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థులు ఉన్నట్లు ప్రధానోపాధ్యాయుడు రామస్వామి పేర్కొన్నారు. మొత్తంగా పాఠశాలలో 97.61 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆయన తెలిపారు. మండలంలోని మూడుచెక్కలపల్లి బాలిక ఆశ్రమ పాఠశాలలో 75 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 69మంది ఉత్తీర్ణత సాధించినట్లు ఇందులో అత్యధికంగా 9.8 జీపీఏ ఇద్దరు విద్యార్థులు సాధించగా 92 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పేర్కొన్నారు. మేడపల్లి, నారక్కపేట నందిగామ, శనిగరం సెకండరీ పాఠశాలల్లో విద్యార్థులు అత్యధికంగా ఉత్తీర్ణత సాధించినట్లు ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పేర్కొన్నారు. రుద్రగూడెం, శనిగరం పాఠశాలలో హాజరైన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించినట్లు వారు తెలిపారు. రుద్రగూడెం కాకతీయ బ్రిలియంట్ స్టార్ ఇంగ్లీషుమీడియం పాఠశాలలో 109 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 108 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ఇందులో జీపీఏ 10/10 ఇద్దరు విద్యార్థులు ఉన్నట్లు పాఠశాల కరస్పాండెంట్ ఎం.కమలాకర్‌రావు పేర్కొన్నారు. మండల కేంద్రానికి చెందిన కారుణ్య జ్యోతి ఇంగ్లీషుమీడియం పాఠశాలలో 56మంది పరీక్షకు హాజరుకాగా 55మంది ఉత్తీర్ణత సాధించి 98.2 శాతం ఉత్తీర్ణత అయినట్లు ఇందులో జీపీఏ 10/10 ముగ్గురు బాలికలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపామేరి పేర్కొన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో 28మంది పరీక్షకు హాజరుకాగా 26మంది ఉత్తీర్ణత సాధించి 92.9 శాతం ఉత్తీర్ణులైనట్లు ప్రత్యేకాధికారి సునిత పేర్కొన్నారు. మొత్తానికి మండలంలోని బాలుర కంటే బాలికలే అత్యధిక ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాధికారి పేర్కొన్నారు.

**దుగ్గొండిలో..**

బుధవారం వెలువడిన పదో తరగతి వార్షిక ఫలితాల్లో మండలంలోని 311 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 298మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. మండలంలోని గిర్నిబావి మహాత్మగాంధీ జ్యోతిబాపులే విద్యార్థులు మండల స్థాయిలో 9.7 జీపీఏలో జవహర్ కుమార్, శివకేశవ రాజేష్, చరణ్, విష్ణుసాయి, ఆర్.విజేష్ హేమంత్‌లు మండల స్థాయిలో ప్రథమ స్థాయిలో నిలిచారు. దుగ్గొండి హైస్కూల్‌కు చెందిన తేజస్విని 9.5 జీపీఏ, నాచినపల్లి ప్రభుత్వ హైస్కూల్‌కు చెందిన విద్యార్థి విజ్ఞేష్ అర్జున్ 9.5 జీపీఏను సాధించి ప్రథమ ద్వితీయ స్థాయిలో నిలిచారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో చదువుల సత్యనారాయణ, ప్రిన్సిపాల్ దేవేందర్, ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్‌లు పాల్గొన్నారు.




## ఫర్టిలైజర్స్ కమిటీ అధ్యక్షులుగా యాదగిరి





చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త

ఫర్టిలైజర్ ఫెస్టిసైడ్స్ అండ్ సీడ్స్ డీలర్స్ అసోసియేషన్ నూతన మండల కమిటిని సభ్యులు బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బుర్రి యాదగిరి, ఉపాధ్యక్షులుగా లింగాల సంతోష్, కార్యదర్శిగా గుగులోతు సురేష్‌లు ఎన్నికయ్యారు. అలాగే గౌరవ అధ్యక్షులుగా బుడిగె దశరథం, ఎండి. రహెమాన్, సలహాదారులుగా లింగాల సూరయ్య, రాకం దేవేందర్, ఎండి. జారీమియాలు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా అంబాల క్రాంతికుమార్, తాటికొండ కోటి, కందికొండ రవి, కమల్‌గౌడ్, సంపత్ తదితరులు ఉన్నారు.

# దళితులకు మరో పైలెట్ ప్రాజెక్టు మంజూరి



నర్సంపేట, మే 10, ప్రభాతవార్త

నర్సంపేట నియోజకవర్గ దళిత ప్రజలకు 20 వేల కోట్లతో మరో వెయ్యి యూనిట్ల పాడిగేదెలు మంజూరి అయినట్లు ఇది దళిత శుభవార్త అని త్వరలోనే గేదెల పంపిణి చేపడుతామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధిపై పాత్రికేయుల సమావేశాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎడ్యూకేషన్, మార్కెటింగ్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్‌లో ఒకసారి ఎప్పుడు రానటువంటి నిధులను ఎప్పుడు చేయనటువంటి పనులను ఏకకాలంలో చేయించడం మరయ యు ఆ పనులను దక్కించుకున్న కాంట్రాక్ట్ ఏజెన్సీలకు సంబంధిత అధికారులు ప్రతి రోజు పర్యవేక్షి ంచాలని సంబంధిత అధికారులను కోరారు. నర్సంపేట నియోజకవర్గం లో 118 గ్రామాల్లో కనెక్టింగ్ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయ న్నారు. మొత్తం 294 గ్రామాలు పల్లెలు తండాలలో 350 కోట్లతో సీసీ రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. నియోజకవర్గం మొత్తం మీద మొత్తం సీసీ రోడ్లు బీటీ రోడ్లు అన్ని కలుపుకొని 394 రోడ్ల పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. ఈ వర్షాకాలంలోపు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సిసి రోడ్డు కావచ్చు. బీటీ రోడ్డు కావచ్చు ఏ పనులు అయితే పెండింగ్లో ఉన్నాయి. ఆ పనులన్నింటిని పూర్తి చేస్తామన్నారు. పనులు జరుగు తున్న ప్రదేశంలో అక్కడక్కడ సోషల్ మీడియా దుష్ప్రచారం జరుగుతుంది. కాబటి దచేయసి పనుల మీద అవగాహన పెంచుకొని మాట్లాడాలని కోరుకుంటున్నామ న్నారు. అభివృద్ధి విషయంలో కానీ, నిధులు విషయంలో కానీ తక్కువైనా ఎక్కువైనా ఏ విషయమైనా నియోజకవర్గ స్థాయి వ్యక్తులు సహించి సలహాలు సూచనలు ఇవ్వచ్చు. అభివృద్ధి విషయంలో వారి సలహాలు సూచనలు తప్పకుండా ఉటానని ఇదివరకే మీకు చెప్పాను, గత మూడు సంవత్సరాల నుంచి ఇంత వరకు ప్రతిపక్ష పార్టీ నుంచి ఎలాంటి సలహాలు కానీ సూచనలు నా దగ్గరకు రాలేదు. ఏ శాఖలోనైనా చుట్టు పక్క నియోజకవర్గాలతో పోలిస్తే నర్సంపేట నియోజకవర్గం నెంబర్‌వన్ స్థాయి వచ్చిందన్నారు.

## ధాన్యం కొనుగోళ్ల రైతులను ఇబ్బందిపెట్టడం తగదు

చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త

ధాన్యం కొనుగోళ్లలో నిర్వాహకులు రైతులను ఇబ్బంది పెట్టడం తగదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. చెన్నారావుపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించారు. ధాన్యం కొనుగోళ్ళ, రైతుల ఇబ్బందులు వంటి విషయాలను వారు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్‌నాయక్ మాట్లాడుతూ రైతు పండించిన ప్రతి గింజ కొంటామని ధాన్యం తడిచినప్పటికి రైతులు ఆందోళన చెందవద్దని ప్రభుత్వమే కొంటుందని చెప్పిన పాలకులు ఇచ్చిన మాటకు కట్టుబడి లేరన్నారు. పెద్ద మొత్తంలో మొక్కజొన్న ధాన్యం వస్తే నాసీ రకం అంటూ తేమ ఉందటూ, తడిసిందని ఇలా కుంటి సాకులు చెప్పడం మంచిది కాదన్నారు. ఆరుగాలం కష్టపడి ధాన్యం పండించిన రైతులు తీరా అమ్మే సమయంలో పడరాని పాట్లు పడుతున్నారన్నారు. వారి కష్టాన్ని గుర్తించి ఎలాంటి శరతులు లేకుండానే ధాన్యం కొనుగోలు చేయాలన్నారు. అంతేగాక కొనుగోళ్లలో అటు రాష్ట్రం ఇటు కేంద్రం దోబూచులాడుతున్నాయన్నారు. అంతే తప్పా రైతులను ఇబ్బంది పెడితే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకోలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యాకయ్యగౌడ్, మాజీ ఎంపిటిసి ఇంద్రసేనారెడ్డి, ఉపసర్పంచ్, వీరన్ననాయక్, తూటి రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు పులుచేరు రాజేందర్, నర్సు నాయక్, కంటెం ప్రభాకర్, బానోతు రమేష్, నాయకులు చెవ్వ వెంకన్న, భద్రునాయక్, ఆకుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కేశవపురం వెంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు



దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త

మండలంలోని కేశవపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో సప్తదశ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా బుధవారం ఘనంగా నిర్వహించారు. నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలు రైతులు పాడిపంటలు సుఃఖ సంతోషాలతో పిల్లా పాపలు చల్లంగా ఉండాలని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వరరావు, ఎంపిటిసి మామునూరి సుమన్, మేర్గు రాంబాబు, బొంత సాయికుమార్, పూజారులు పాల్గొన్నారు.

## వలసలు నివారించి ఉపాధిహామిలో కూలీలుగా పనులు చేయాలి



దుగ్గొండి, మే 10, ప్రభాతవార్త

గ్రామంలో వలసలు నివారించి జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలని ఎంపిడివో కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో బుధవారం ఉపాధిహామి పథకం కూలీలను వన నర్సరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబ్‌కార్డు ఉన్న ప్రతి కూలీ ఉపాధిహామి పథకంలో పనులు చేయాలన్నారు. గ్రామాల్లో కూలీల సంఖ్యను పెంచేవిధంగా చేయాలన్నారు. పనిప్రదేశాల్లో మౌళిక వసతులు కల్పించేవిధంగా చేయాలన్నారు. మస్టర్లో బినామి పేర్లు నమోదు చేయవద్దన్నారు. వన నర్సరీ మొక్కలను చనిపోకుండా చూడాలన్నారు. రాభోయే వర్షాకాలంలో ప్రతి ఒక్కరికి మొక్కలను ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, ఉపాధిహామి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫామ్ సాగుతో అధికలాభాలు



నెక్కొండ, మే 10, ప్రభాతవార్త

మండలంలోని రైతు వేదికలో ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి రామ్‌చరణ్ మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ పంట దీర్ఘకాలిక పంట ఒకసారి నాటితే 40 సంవత్సరాల వరకు కూడా దిగుబడి వస్తుందని అంతేకాకుండా నాటిన 4 సంవత్సరాల వరకు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందన్నారు. అదేవిధంగా మూడు సంవత్సరాల వరకు అంతర పంటగా కూరగాయలు, పప్పుదినుసులు, మొక్కజొన్న, మిరప వంటి పంటలు పండిచ్చుకోవచ్చన్నారు. దీంతో రైతులు అధిక లాభాలు ఆర్జించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సతీష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడం.. శ్రీరామ ట్రస్ట్ లక్ష్యం..!

**-అత్యధికంగా తాడ్వాయి మండలంలోనే సేవా కార్యక్రమాలు**

**-శ్రీరామట్రస్ట్‌కు హర్షం తెలుపుతున్న అన్ని వర్గాల ప్రజలు**

**తాడ్వాయి, ప్రభాతవార్త :** ఏజెన్సీ ప్రాంతంలో పేద ప్రజలను ఆదుకోవడం లక్ష్యంగా పెట్టుకున్న శ్రీరామట్రస్ట్ అనేక సేవలను అందిస్తున్నారు. మారుమూల మండలమైన తాడ్వాయి మండలంలోని ఇటీవల కాలంలో పలు గ్రామాలలో కుటుంబపోషకులు మరణించారు. నాలుగు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో బీద కుటుంబానికి చెందిన ఓ యువకుడు మృతిచెందాడు. ఈ కుటుంబాలకు మంగపేట శ్రీరామట్రస్ట్ ఆర్థిక సహాయం, వంట సామాగ్రి పంపిణీ చేశారు. తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో వారం రోజుల క్రితం పిడుగు పడి 10 దుక్కిటెద్దులు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకుని శ్రీరామ ట్రస్ట్ సభ్యులు బాడిశ రమేష్ ఆధ్వర్యంలో ఆ గిరిజన రైతులకు ఆర్థిక సహాయం చేసి బియ్యం పంపిణీ చేశారు. లింగాల పక్కనే గల మామిడిగూడెం, దుబ్బగూడెం గ్రామాలలో కుటుంబపోషకులు చనిపోయిన ఐదు కుటుంబాలలో విషాధచాయలు అలుముకున్నాయి. ఆ కుటుంబాలను సందర్శించి సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా మలుగు జిల్లాలోనే పలు మండలాలలో కాకుండా ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు పెడుతున్నారు. మంగపేటకు చెందిన మాజీ ఎంపీపీ బాడిశ రామకృష్ణ 10 సంవత్సరాల పాటు ప్రజాప్రతినిధిగా ప్రజల్లో విలసిల్లారు. అతని కుమారుడు



అయిన బాడిశ రామకృష్ణ శ్రీరామ ట్రస్ట్ పెట్టి పేదలను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నారు. అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఈసం సమ్మయ్య, చెన్నూరు వెంకటేశ్వర్లు, పెండకట్ల కృష్ణ, దుబ్బగూడెం సర్పంచ్ ఈసం కాంతారావు, మేడారం డైరెక్టర్ బండి వీరస్వామి, ఎస్సీ సెల్ నాయకులు గాంధర్ల సారయ్య, పెనుక సమ్మయ్య, సోలం పాపారావు, ఈక వీరస్వామి, గుమ్మడి సరిత, కల్తి సతీష్, ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, బాడిశ ఆది, మునిగెల మహేష్, బోడ ప్రవీణ్, చవలం వేణువర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

# పదిలో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల హర్షం



**ఏటూర్‌నాగారం, మే 10,ప్రభాతవార్త:** ఐటిడిఏ పరిధిలోని 96 పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థునులు 2042 మంది ఉత్తీర్ణత సాధించిడం పట్ల పీఓ అంకిత్ హర్షం వ్యక్తం చేశారు.100 శాతం ఫలితాలు సాధించిన మూడు గురుకుల పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందిచారు. 96 ఎఠశాలలో 21 పాఠశాలలు 100 శాతం ఫలితాలు నమోదు చేశాయని మొత్తంగా 83.6 శాతం ఉత్తీర్ణత సాధించారు. అదే విధంగా 15 గురుకుల పాఠశాలల నందు 1211 విద్యార్థులకు గాను 1143 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 94.4 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు. ములుగు జిల్లాలో 32 పాఠశాలలో 731 మంది విద్యార్థులకు 644 మంది విద్యార్థులు 88 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. ములుగులోని ఆశ్రమ పాఠశాల, మేడారం, ఊరట్టం, పొడిశాల మరియు రాయినిగూడెం, ఎస్టీ జెహెచ్ ములుగు, పస్ర 100 శాతం ఫలితాలు సాధించినట్లు తెలిపారు. భూపాలపల్లి జిల్లాలో 10 పాఠశాలలో 233 మంది విద్యార్థులకు గాను 185 మంది 79శాతం ఉత్తీర్ణత సాధించారు. మేడిపల్లి ఆశ్రమ పాఠశాల, మహాముత్తారం, తాడిచర్ల 100 శాతం ఫలితాలు సాధించాయి. మహబూబాబాద్ జిల్లాలో 30 పాఠశాలలో 856 మంది విద్యార్థులకు 661 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 77 శాతంతో నిలిచారన్నారు. మహబూబాబాద్ లో సాదిండ్డిపల్లి, కొరవి,తొర్రూర్ పాఠశాలలు 100 శాతం ఫలితాలు నమోదు అయ్యాయని అన్నారు. వరంగల్‌లో 8 పాఠశాలలో 90 శాతం ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. హన్మకొండలో 89 శాతం, జనగామ జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. పదవతరగతి ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పీవో అంకిత్ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు.

## దాడికి నిరసనగా నోటికి నల్ల రిబ్బన్‌తో నిరసన



**ములుగు, మే 10. ప్రభాతవార్త :** ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శాంతి యుతంగా జూనియర్ పంచాయతీ అవుట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శాంతియుతంగా నిరవధిక సమ్మె చేపడుతుండగా, అన్ని రాజకీయ పక్షాలు, ప్రజా సంఘాల నేతలు, సంఘీభావం తెలియజేస్తున్న క్రమంలో తీన్మార్ మల్లన్న టీం నుండి ములుగు బాధ్యులు కిషన్ వచ్చిన సంఘీభావం తెలిపి వెళ్లిపోవడం జరిగిందని, ఈ క్రమంలో వారు అనుచిత వ్యాఖ్యలు చేసినారని బిఆర్ఎస్ నాయకులు మా పంచాయతీ కార్యదర్శిని తీన్మార్ మల్లన్న టీం అని పొరపడి భౌతిక దాడి చేయడం జరిగిందని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ తెలిపారు. ఇది అమానవీయ ఘటన అని మేము గత 12 రోజులుగా శాంతియుతంగా సమ్మె చేస్తుంటే దాడులు చేయడం సరికాదని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా కమిటీ పేర్కొంది. తామంతా శాంతియుతంగా ఏ రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండానే ఉద్యోగ భద్రత, పొట్ట తిప్పల కోసం శాంతి యుతంగా ముఖ్యమంత్రిని మా సమస్యల పరిష్కారం దిశగా వేడకున్నామే తప్ప ఏ రోజు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసనలు చేయలేదని వారు స్పష్టం చేశారు. మమ్మల్నీ జేపీఎస్‌లుగా నియమించిన సిఎం కేసిర్ మాకు రెగ్యులర్ చేసి మా భవిష్యత్ కాపాడుతారనే నమ్మకంతో ఉన్నామని వారు తెలిపారు.

## పంట భూములను సర్వనాశనం చేస్తున్న గుత్తేదారు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:** రహదారి నిర్మాణ పనుల పేరుతో గుత్తేదారు ఇష్టారాజ్యంగా జెసిబితో తమ పంట భూములను సర్వనాశనం చేస్తున్నారని రైతులు గగ్గోలు పెడుతున్నారు. మండలంలోని దుంపలగూడెం పాపయ్యపల్లి గ్రామాల మధ్య బిటి రహదారి ఐటీడీఏ నిధుల ద్వారా మంజూరి అయింది. బుధవారం సంబంధిత గుత్తేదార రమేష్ జెసిబి సహాయంతో సైడ్ బరం పనుల కోసం రైతుల వ్యవసాయ పంట భూములు మనిషి లోతుకుపైగా మట్టిని తీస్తూ రహదారి నిర్మాణం వేస్తున్నారు. దీనిని చూసిన రైతులు అయ్యో అంటూ నెత్తినోరు మొత్తుకుంటున్నారు. ఈ విషయమే సంబంధిత కాంట్రాక్టర్ రమేష్‌ను వివరణ కోరగా ఈ వర్క్ నేను చేయనని ఊరుకున్నప్పటికీ కలెక్టర్ అధికారులు బ్రతిమిలాడితేనే చేస్తున్నానని రైతులు ఇలా అభ్యంతరం చెబితే తన వల్ల కాదని న్నారు. రహదారికి సంబంధించిన ప్రొసీడింగ్ ఆర్డర్స్ చూపించమని రైతులు అడిగితే తన వద్ద లేవని చెబుతున్నాడని రైతులు అంటున్నారు. ఈ రహదారి నిర్మాణ పనుల్లో తమ భూమిని కాపాడాలని వేడుకుంటున్నట్లు రైతులు తెలిపారు. స్థానిక సర్పంచ్ భూక్య వాణిరాజునాయక్ జోక్యం చేసుకొని సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

# ములుగు వార్త

## కార్యదర్శులపై దాడిని ఖండించిన ఎమ్మెల్యే సీతక్క

**దాడికి చేసిన బిఆర్ఎస్ నాయకులపై చర్య తీసుకోవాలి**

**జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి**

**కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి డా. సీతక్క**



**ములుగు, మే 10, ప్రభాతవార్త :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బిఆర్ఎస్ నాయకుల దాడిని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క ఖాండించారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరసన వేధిక వద్దకు బుధవారం చేరుకొని వారిని పరామర్శించి మద్ధతుగా నిలిచారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు శాంతి యుతంగా నిరసన వ్యక్తం చేస్తుండగా వారు దాడి చేయడం హేయమైన చర్య అని ఆమె అన్నారు. దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కేసిఆర్ సర్కార్ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను నెరవేర్చకుంటే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో న్యాయమైన డిమాండ్‌లను నెరవేరుస్తామని తెలిపారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులర్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ఆమె తెలిపారు. ఆమె వెంట కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, జిలా్ల నాయకులు చింతనిప్పుల బిక్షపతి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ రహీమోద్దీన్, నాయకులు సీతారాం నాయక్, జంపాల ప్రభాకర్, షకీల్, శంకరయ్య, ఈక కృష్ణ, ఎండీ. అజ్జు, బోడ సతీష్ తదితరులు ఉన్నారు.

## జియో సేవలు ప్రారంభించిన ఎమ్మెల్యే డా.సీతక్క




**ములుగు, మే 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా కేంద్రంలో జియో 5జి సేవలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలో జియో కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 5జి టవర్‌ను ఆమె మంగళవారం ప్రారంభిఒచారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ 5జీ సేవలను జిల్లాలోని మారు గ్రామాలకు సైతం విస్తరింపజేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ కో ఆర్డినేటర్ గొల్లపల్లి రాజేందర్ గౌడ్, మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు సీతారాం, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, జిల్లా నాయకులు చింతనిప్పుల బిక్షపతి, నాయకులు షకీల్, శంకరయ్య, ఈక కృష్ణ, గందె శ్రీను, ఎండీ అజ్జూ, బోడ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా



పాలకుర్తి, మే10 ప్రభాతవార్త : పాలకుర్తి నియోజకవర్గంలోని ప్రతీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మండలంలోని బమ్మెర(గ్రామానికి చెందిన బీఆర్ఎస్‌పార్టీ యువజన నాయకుడు జిట్టబోయిన మధు ప్రమాదవశాత్తు మరణించడంతో మధు భార్య అఖిలకు క్రియాశీల సభ్యత్వం ద్వారా మంజూరైన రూ.2లక్షల విలువైన చెక్కును హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని మంత్రి దయాకర్‌రావు నివాసంలో బుధవారం అందచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఏ కార్యకర్తకు కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు బత్తిని గోపాల్, దార శంకరయ్య, జోగు గోపి, యన్నకూన యాకయ్య, శివరాత్రి సుధాకరన, సోమయ్య, కొమురెల్లి, బత్తిని మదన్, నాగరాజు, భిక్షపతి, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థికసాయం



రఘునాథపల్లి, మే10 ప్రభాతవార్త : మండలంలోని గోవర్ధనగిరి గ్రామంలో దుస్సా యాదగిరి ఇటీవల కరెంట్‌షాక్‌తో మృతి చెందగా ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య యాదగిరి నివాసాన్ని బుధవారం సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈసందర్భంగా రూ.5వేలు ఆర్థిక సాయం అందచేసి వారికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేశారు. అనంతరం ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ యాదగిరి ప్రమాదవశాత్తు కరెంట్‌షాక్‌తో మరణించినందున విద్యుత్ శాఖ ద్వారా ప్రమాదభీమా కింద రూ.5లక్షలు, గుంట భూమి ఉన్నాకూడా రైతుబీమా ద్వారా రూ.5లక్షలు, ఒకవేళ మత్స్యకార సభ్యత్వం ఉన్నట్లయితే మత్స్యకార భీమా ద్వారా రూ.5లక్షలు, బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం కలిగి ఉంటే పార్టీపరంగా రూ.2లక్షలు అన్నివిధాలుగా బీమా సౌకర్యాలు రాష్ట్ర ప్రభుత్వం, పార్టీ పరంగా రావడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ వైస్‌చైర్మన్ ముసిపట్ల విజయ్, మండల అధ్యక్షులు వారాల రమేష్ ,గ్రామసర్పంచ్ శంకరి అనిత శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ దొనికెల రమాదేవి తదితరులు ఉన్నారు.

# ట్రీ గార్డ్స్ వద్ద పాదులు కలుపు మొక్కలను తీయించాలి

**-జడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరణ్**

కాటారం, మే 10, ప్రభాతవార్త : మండలంలోని మేడిపల్లి గ్రామ పంచాయతీ బస్వాపూర్ నందు జాతీయ రహదారి ప్లాంటేషన్‌ను జడ్పీ డిప్యూటీ సిఈఓ రఘువరణ్ బుధవారం సందర్శించి పలు సూచనలు చేశారు. ట్రీ గార్డ్స్ సెట్ చేస్తూ, పాదులు, కలుపు మొక్కలను తీయించాలని తెలిపారు. అనంతరం కాటారం మండలకేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. మండలంలోని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులకు, టెక్నికల్ అసిస్టెంట్‌లకు, పంచాయతీ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. నేషనల్ హైవే ప్లాంటేషన్ మేడిపల్లి నుండి నస్తూర్‌పల్లి వరకు 14కిలోమీటర్ల మేరకు ట్రీ గార్డ్స్ సరి చేయుట, పాదులు తీయించుట, కలుపు మొక్కలు మొదలగు పనులు వాచర్‌లతో తొలగించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో యంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్, ఏపిఓ నేరద వెంకన్న, గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు ఆర్.విద్యానాథ్, ఎస్.రవిశంకర్, టెక్నికల్ అసిస్టెంట్లు రవళి, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



## రికార్డులను పరిశీలించిన సర్పంచ్,వైస్ ఎంపీపీ



స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త : మండలంలోని తాటికొండ గ్రామంలో శ్రీ రాజరాజేశ్వర ఐకేపీ వరిధాన్యం కొనుగోలు సెంటర్‌ను గ్రామసర్పంచ్ చల్లా ఉమాదేవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా వారు రికార్డులను పరిశీలించి రైతులకు సక్రమంగా డబ్బులు పడుతున్నాయా లేదా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీవో యాకూబ్, సీసీ యాదగిరి, ఐకేపీ కమిటీ సభ్యులు బేతి మంజుల, ఎండి.ఖలీదాబేగం, ఐలోని రజిత, ఏదునూరి అనిత, చాగంటి సునిత, వాటర్‌మెన్ రవ్వ శ్రీనివాస్, రైతులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ పథకం గురించి తెలుసుకున్న బీకెఎంయునాయకులు




చిల్పూర్, మే10 ప్రభాతవార్త : మండలంలోని శ్రీపతిపల్లి ఉపాధిహామీ వందరోజుల పనిపథకంలో పనిచేస్తున్న సభ్యుల ఆర్థిక పరిస్థితులను బీకెఎంయు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్ తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఉపాధిహామీ పనులను గుట్టలు, బోళ్లలో పనిచేస్తున్న కార్మికులను కనీస సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. అలాగే పనివేళల్లో గాయాలపాలైనా, తాగునీరు తదితర వివరాలను వారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పిట్టలకుమార్, గ్రామ ఉపాధి సభ్యులు,గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## దుర్గామాతను దర్శించుకున్న ఏసీపీ, సీఐ, ఎస్ఐలు



రఘునాథపల్లి, మే10 ప్రభాతవార్త : రఘునాథపల్లి మండలకేంద్రంలో దుర్గమ్మ, ఎల్లమ్మ, ముత్యాలమ్మ, మైసమ్మ, పోచమ్మ పండుగల సందర్భంగా బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ డి.రఘుచందర్, సీఐ వరాఘవేందర్, చిల్పూర్ ఎస్ఐ బొల్లం వినయ్‌కుమార్, లింగాలఘణపురం ఎస్ఐ ప్రవీణ్‌లు దుర్గామాతను దర్శించుకుని పూజలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా వారికి గ్రామసర్పంచ్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ పోకల శివకుమార్ స్వాగతం పలికి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులను కోల్పోయిన గిరిజనులకు ఆర్థికసాయం అందించిన పీవో



ఏటూర్‌నాగారం, మే 10,ప్రభాతవార్త: తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామంలో గత నెల 25న పిడుగుపాటుకు గురై నాలుగు పశువులు మృతి చెందగా, అట్టి పశువుల యజమానులు చాపల కాంతారావు, చాపల సుధాకర్, పులసం నారాయణ, పూనెం రామయ్యలకు గిరిజన సహాయనిధి కింద బుధవారం స్థానిక ఐటిడిఏ కార్యాలయంలో పీవో అంకిత్ ఒక్కొక్కరికీ రూ. 25 వేలు చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన జవహార్ నగర్ మోడల్‌స్కూల్

వెంకటాపూర్(రామప్ప) ప్రభాతవార్త: మోడల్ స్కూల్ జవహర్ నగర్‌లో 2022-23 సంవత్సరానికి 10వ తరగతి పరీక్షా ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించింది. మొత్తం 96 మంది విద్యార్థులు పరీక్షకి హాజరుకాగా 81 మంది పరీక్ష పాస్ అయ్యారు. ఈ ఫలితాలలో ఒడెల హరీష్ 10 జీపీఏ, సామల విజయ్ 9.5 జీపీఏ మార్కులు సాధించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ రిజల్ట్స్‌లో రాష్ట్రంలో ఫస్ట్ రావడం గర్వకారణం

ములుగు, మే 10, ప్రభాతవార్త : ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో ములుగు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలువడం ఎంతో గర్వకారణమని కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డా. సీతక్క అన్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె విద్యార్థినీ విద్యార్థులకు మంచి ఫలితాలు రావడంలో కృషి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా టాపర్‌గా నిలిచిన మంగపేట మండలం నర్సింహా సాగర్ గ్రామం గాంధీ నగర్ బండారి వెంకటయ్య-నర్సయ్య కూతరు బండారు మారియాకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఫెయిల్ అయిన విద్యార్థులు కుంగిపోకుండా ధైర్యంగా ఉండాలని, వచ్చే సప్లిమెంటరీ లో పాస్ అవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, ములుగు మండల అధ్యక్షులు ఎండీ. చాంద్ పాషా, జిల్లా నాయకులు చింతనిప్పుల భిక్షపతి, ఎంపీటీసీ ఈక కృష్ణ, నాయకులు షకీల్, గంది శ్రీను, ఎండీ. అజ్జు, బోడ సతీస్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ తూర్పులో షాదీముబారక్ చెక్కుల పండుగ

**- ప్రజల అండతో నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యం**

**-20వ డివిజన్‌లో 2 కోట్ల 60లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**- పలు కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నన్నపునేని**



*ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:*

వరంగల్ తూర్పు నియోజకవర్గం 21వ డివిజన్‌లో షాదీముబారక్ చెక్కుల పంపిణితో మైనార్టీల ఇండ్లలో కేసిఆర్ బాసటగా నిలిచారని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. నియోజకవర్గానికి చెందిన 100మందికి కోటి పదకొండు వేల ఆరువందల రూపాయల విలువగల 100 చెక్కులను లబ్ధిదారులకు షాదిముబారక్ చెక్కులను డివిజన్ తాజ్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై ఎమ్మెల్యే నన్నపునేని లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు. ఇందులో భాగంగానే నియోజకవర్గంలో 20వ డివిజన్లోఓ నేడు 2 కోట్ల 60లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ శంకుస్థాపనే చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్‌కు తూర్పు నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉందని అందుకే మనకు అత్యధిక నిధులు కేటాయించారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల అభ్యున్నతి నియోజకవర్గ అభివృద్ధి ద్యేయంగా తాను రాజకీయాల్లోకి వచ్చానని అందుకు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు ఉంచామని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం వరంగల్ ములుగు రోడ్డు సమీపంలో వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగిన మార్గం ధర్మదేవ్ కుమార్తె వరుదిని వివాహ వేడుకకు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుండేటి నరేందర్, మహమ్మద్ పురానర్ఘున్, సురేష్‌జోషి, బాలిన సురేష్, ఆకుతోట తేజస్వి, శిరీష్, ఓని భాస్కర్, 22వ డివిజన్ ఇంచార్జి మావురపు గీత విజయ్, భాస్కరరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ముస్లిం పెద్దలు, మైనార్టీ నాయకులు మాజీ కార్పొరేటర్ బయ్య స్వామి, ప్రముఖ వ్యాపారవేత్త మల్లారెడ్డి జీటీపే అధ్యక్షులు తాళ్లపెల్లి ప్రకాష్‌గౌడ్, డివిజన్ అధ్యక్షులు మహ్మద్ ఇగ్బాల్, డివిజన్ ఇంచార్జి దుబ్బ శ్రీనివాస్, ముఖ్య నాయకులు, యూత్ నాయకులు పాల్గొన్నారు.

# అధికారం కోసం రాజకీయ పోరాటం అనివార్యం

**పార్టీలకు అతీతంగా బిసిలు ఏకీకృతం కావాలి**

**రాజకీయంగానే రాజ్యాధికారం దక్కుతుంది**

**బిసిలు రాజకీయ పోరాటంకు సిద్దంగా ఉండాలి**

**వరంగల్ తూర్పు బిజెపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్‌బాబు**



*వరంగల్ ప్రభాతవార్త మే 10:*

గ్రేటర్ వరంగల్ మహానగరం తూర్పు నియోజకవర్గంలోని దేశాయ్‌పేటలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక సమావేశం ప్రముఖ న్యాయవాది బిసి నాయకులు అల్లం నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీమంత్రి వర్యులు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, ప్రో:మురళీ మనోహర్, మాజీ ఎమ్మెల్యే మోలుగూరి బిక్షపతి, బిసి సంఘం ఉమ్మడి జిల్లా, ఐఎంఎ రాష్ట్ర అధ్యక్షులు వడ్లకోండ వేణుగోపాల్, కెయుజాక్ చైర్మన్ తిరుపతి యాదవ్, బిసి మేధావుల ఫోరం అధ్యక్షులు చింతం ప్రవీణ్, పెరిక సంఘం అధ్యక్షులు చింతల అనిల్, వరంగల్ తూర్పు కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు ప్రముఖులు పాల్గొన్నారు. ఈటెల రాజెందర్ మాట్లాడుతూ: బిసిలు ఏకతాటిపైకి వచ్చి బిసిల అస్తిత్వం ఆర్థిక రాజకీయ పురోగతి కోసం పాటుపడాలని దేశంలో ఎన్నో రాష్ట్రాల్లో బిసిల రాజ్యాధికారం సాధించారన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం ఏ రాష్ట్రంలో జరగని ఉధ్యమాలు పోరాటాలు తెలంగాణలో జరిగినట్లు తెలంగాణ చరిత్ర చెబుతుందని అన్నారు. తెలంగాణలో మెజారిటీ ప్రజల ఓట్లను నోట్లతో కొంటూ అధికారం చేజిక్కుంచు కుంటున్నారని అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి రోడ్డున పడే వరకు తీసుకు వచ్చారని బిసిల కుల వృత్తులను ఆర్థికంగా రాజకీయంగా నిర్వీర్యం చేస్తున్న పాలకులకు రానున్న రోజుల్లో బిసిలు గుణపాఠం చెప్పాలని అన్నారు.

**ప్రో: మురళీ మనోహర్ మాట్లాడుతూ:** బిసిలు గత తొమ్మిది సంవత్సరాల పాలనపై మేధమదనం చేయాల్సిన అవసరం ఉందని విధ్యా వైద్యం సంసదకి బిసిలు దూరం అవుతున్నారని అన్నారు. బిసిలు ఏకతాటిపైకి వచ్చి రాజ్యాదికారం వైపు అడుగులు వేయాల్సిన సమయం వచ్చిందని ఇలాంటి రౌండ్ టేబుల్ సమావేశాలు రాష్ట్రంలో అన్ని జిల్లాలో నిర్వహించి బిసి ముఖ్యమంత్రిని సాధించుకోవాలని అన్నారు.

**కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ:**

తెలంగాణ మలి దశ ఉధ్యమంలో బిసిలు రాజ్యాధికారం కోసం ఐక్య పోరాటాలు చేయాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. స్వరాష్ట్రంలో ఎక్కువగా బిసిలే నష్టపోయారని గతంలో చేసిన సమగ్ర సర్వేరిపోర్టు బయట పెడితే కెసిఆర్ బండారం బిసిల సంఖ్యా బలం బయట పడుతుందని అన్నారు. బిసిల్లో పేరొందిన చేనేత, మంగలి, చాకలి, వడ్డెర, నాయబ్రాహ్మణ, మేదరి, కమ్మరి, గౌడ, కుమ్మరి తదితర కులవృత్తుల వారు కలిసి కట్టుగా ఉండి అస్తిత్వాన్ని కాపాడుకోవాలని అన్నారు. గడీల పాలనలో మగ్గుతున్న తెంగాణను బిసిలు విముక్తి కోసం రాజకీయ పోరాటం చేయాల్సిన సమయం వచ్చిందని గొర్ల బర్ల ధోబీ చేపల ప్రలోభాలకు లొంగకుండా బిసి ముద్ద బిడ్డా దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడి అదుగు జాడల్లో నడిచి రాజ్యాధికారం తెలంగాణలో దక్కించు కోవాలని అన్నారు.పార్టీలకు అతీతంగా బిసిలు అధిక సంఖ్యలో పాల్గొనడం నిర్వాహకులు అల్లం నాగరాజును ముక్త కంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రత్నం సతీష్ షా, డా.వన్నాల వెంకటరమణ, సముద్రాల పరమేశ్, పిట్టల కిరణ్, కనుకుంట్ల రంజిత్, బాకం హరిశంకర్, భైరి శ్యాం సుందర్, ముంద్రాతి వెంకటేశ్వర్లు, ఆడెపు వెంకటేశ్, గోకె వెంకటేశ్, కోట సతీష్, బండి సుజాత, కాసు శిల్ప, కోమాకుల నాగరాజు, మాచర్ల ధీన్‌దయాల్ అన్ని కుల సంఘాల నాయకులు మేధావులు ప్రముకులు తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి సిఎం కప్ క్రీడోత్సవాలు ఏర్పాటు

*ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10:*

మండల కేంద్రంలోని స్థానిక కార్మెల్ కాన్వెంట్ పాఠశాలలో ఎంపిపి శ్రీమతి మేకల స్వప్న అధ్యక్షతన సిఎం కప్ 2023 బెస్ట్ ప్రైస్ ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి పోటీలు ఈ నెల 15నుండి 17వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పురుషులు 15సంవత్సరాల నుండి 36సంవత్సరాల వయసు కలిగిని అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ వ్యక్తిగత టీంల ద్వారా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 12లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ గ్రామస్థాయి మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఆపై రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ జి.రవిందర్ రెడ్డి, ఎంపిడివో టి.సునీత, ఎంఈవో ఈసరి రవిందర్, ఎస్సై జె.పరమేష్, ఎంఎల్‌వో మనోహర్ నాయక్, పిడిడి బాల మురళి కృష్ణ, వివిద పాఠశాలల పిఇటిలు పాల్గొన్నారు.

## వరంగల్ వార్త

# సిఎం కప్ మండల పోటీలకు ఆహ్వానం

*భీమదేవరపల్లి ప్రభాతవార్త మే 10:*



మండల స్థాయి క్రీడాకారుల నుండి సిఎం కప్ పోటీలకు ధరఖాస్తు స్వీకరిస్తున్నట్లు ఎంపిడిఓ ఎల్ బాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కప్ 2023 మండల స్థాయి పోటీలు ఈ నెల 15నుండి 17వరకు మండల కేంద్రంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పురుషులు 15సంవత్సరాల నుండి 36సంవత్సరాల వయసు కలిగిని అథ్లెటిక్, వాలీబాల్, కబడ్డీ, కోకో, ఫుట్‌బాల్ క్రీడాకారులు తమ వ్యక్తిగత టీంల ద్వారా మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈనెల 12లోపు ధరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ గ్రామస్థాయి మండల స్థాయి క్రీడల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి ఆపై రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

*ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 10:*



ఎల్కతుర్తి మండల కేంద్రంలో హనుమాన్ శోభాయాత్ర హనుమాన్ స్వాముల ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ యాత్రకు ముఖ్య అతిదిగా రాష్ట్ర మాజీ హౌజ్‌బోర్డ్ చైర్మన్ శ్రీరామ్ చక్రవర్తి, అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, మాజీ సర్పంచ్ గోలి రాజేశ్వర్ రావు, ప్రదాన కార్యదర్శి కోరె కార్తీక్, నాయకులు శ్రీపతి మధుకర్, పెరుగు మధు, ఒబిసి మోర్చా మండల అధ్యక్షులు గొడిషాల వినయ్ గౌడ్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి అంచనగిరి వెంకటరమణ, బిజెవైఎం నాయకులు కొమ్మిడి శ్రావణ్ రెడ్డి, హనుమాన్ భక్తులు గ్రామ మండల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎల్లాపూర్ ప్రభుత్వ భూములు పరిరక్షించాలి

**పరిరక్షణ జెఎసి కమిటి డిమాండ్**

*హసన్‌పర్తి ప్రభాతవార్త మే10:*

మండల కేంద్రంలోని ఎల్లాపూర్ ప్రభుత్వ భూములను పరిరక్షించాలని మండల పరిరక్షణ జెఎసి కమిటి డిమాండ్ డిమాండ్ చేసింది. బుధవారం వారు మాట్లాడుతూ సర్వేనంబర్ 246లో గల రెండు ఎకరాల పదహారు గుంటల ప్రభుత్వ భూమి కబ్జాపై కలెక్టర్‌కు వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. వెంటనే కలెక్టర్ ఆరడివోకు, మండల ఎమ్మార్వో బండి నాగేశ్వర్ రావుకు విచారణకై ఆదేశించారని అన్నారు. ఎల్లాపూర్ చేపల బావికై గ్రామస్తులతో 1973లో అప్పటి ఇండస్ట్రియలిస్ట్ సుబ్రహ్మణ్యం చేపల బావిని ప్రారంభించారని ఇప్పుడు కొందరు అడ్డదారిలో దుర్విని యోగం చేసి కోట్లకు పడకెత్తారని అన్నారు. సంభందించిన ప్రభుత్వ అది కారులు తక్షణమే స్పందించి విచారణ జరిపి గ్రామస్తులకు చెందాల్సిన ఆస్తులను తిరిగి ఇప్పించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.



జనగామ వార్త

# ఆత్మీయ సమ్మేళనాలుపక్కనపెట్టి రైతులను ఆదుకోవాలి

**- మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఆత్మీయ సమ్మేళనాలు పక్కనపెట్టి రైతులను ఆదుకోవాలని మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కోర్ కమిటీ సభ్యులు వివేక్ వెంకటస్వామి డిమాండ్ చేశారు. బుధవారం స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈసందర్భంగా ధాన్యాన్ని పరిశీలించి రైతుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షాలకు పంటనష్టపోయిన మిగిలిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకవస్తే మిల్లర్లు బస్తాకు రెండుకిలోలు అదనంగా కాంటా వేయాలనే డిమాండ్‌తో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నారన్నారు. రైతు పండించిన ఆఖరి గింజవరకు కొంటామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం కిక్కురుమనకుండా ఉందని ఎద్దేవా చేశారు. ఎందుకు రైతులను ఇబ్బందుల పాలు చేస్తున్నారని మిల్లర్లను అడిగితే తాము మంత్రులకు, ప్రభుత్వానికి కమిషన్ ఇస్తున్నామని అంటున్నారని ఆరోపించారు. అదేవిధంగా నష్టపోయిన రైతులకు ఎకరాకు పదివేలు ఇస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్లపై ఒత్తిడి తీసుకవచ్చి ధాన్యం కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఎకరాకు 20వేలు నష్టపరిహారం రైతులకు చెల్లించాలని, వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు రుణమాఫీ చేయకుండా, వారిధాన్యాన్ని పూర్తి స్థాయిలో కొనుగోలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యంచూస్తుందని మండిపడ్డారు. కేసీఆర్ ఇకనైనా స్పందించి రైతులకు న్యాయం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు మాదాసు వెంకటేశ్, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

**-41కిలోలు మాత్రమే కాంటా వేయాలని డిమాండ్**



**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :** ధాన్యం కొనుగోలు చేయాలని బస్తాకు 41కిలోలు మాత్రమే కాంటా వేయాలని డిమాండ్‌చేస్తూ రైతులు డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై బుధవారం ధాన్యాన్ని తగుల పెడుతూ రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు మాట్లాడుతూ స్థానిక ఐకేపీ కేంద్రంలో శుభ్రం చేసిన ధాన్యానికి టోకెన్ తీసుకున్న తరువాత కూడా ధాన్యం ప్రస్తుతం తూకం వేస్తున్న ప్రకారం కాకుండా 42కిలోలు తూకం వేస్తేనే ధాన్యం తీసుకుంటామని సంబంధిత రైస్‌మిల్లర్ తమను ఇబ్బందులకు గురిచేయడం జరిగిందన్నారు. ఈవిషయమై కలెక్టర్‌కు, సివిల్‌సప్లయ్‌జిల్లా అధికారికి తెలియచేయడం వలన వారు స్థానిక మిల్లును క్యాన్సల్‌చేసి ధాన్యాన్ని జనగామ మిల్లుకు తరలించమని చెప్పడం జరిగిందన్నారు. అక్కడ కూడా రైస్‌మిల్లర్లు 42కిలోలు కాంటా వేస్తేనే ధాన్యం తీసుకుంటామని లేకపోతే తీసుకోమని మూడురోజుల నుంచి లోడ్ అయిన లారీలను అన్‌లోడ్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. అప్పులుచేసి ఆరుగాలం కష్టపడి పండించిన పంట అకాల వర్షాల వల్ల నష్టపోవడమే కాకుండా మిల్లర్ల వైఖరితో పూర్తిగా నష్టపోతామని ఆవేదన వ్యక్తంచేశారు. తమ ధాన్యం తగులబెడుతామని కానీ 42కిలోలు మాత్రం కాంటా వేయమని రైతులు స్పష్టంచేశారు. అధికారులు వెంటనే స్పందించిమిల్లర్లపై ఒత్తిడి తెచ్చి ధాన్యం కొనుగోలు చేయడానికి తగిన చర్యలు చేపట్టాలని డిమాండ్‌చేశారు. లేనిపక్షంలో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి అప్పులు కట్టలేని తాము ఆత్మహత్య చేసుకోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో రైతులు జాబు కుమారస్వామి, చేపూరి ప్రభుదాస్, ఆకుల జనార్దన్, జాబు శంకరయ్య, వార్డుసభ్యులు గాండ్ల శోభన్‌బాబు, గాండ్ల రాజు పాల్గొన్నారు.

## అత్యంత భక్తిశ్రద్దలతో దుర్గామాత అమ్మవారికి బోనాలు



**రఘునాథపల్లి, మే10 ప్రభాతవార్త :** గ్రామదేవతల పండుగను పురస్కరించుకుని చివరిరోజు బుధవారం మండలకేంద్రంలోని శ్రీ విజయ దుర్గామాత ఆలయం వద్ద దుర్గామాత పూజారులు గంగరబోయిన అంజయ్య, ఇట్టబోయిన రాజయ్య, సార్ల కొమురయ్యలు ఆలయ ప్రాంగణంలో అశేష భక్తజన సందోహం నడుమ పెద్దపట్నంవేసిన తరువాత పూజారులు దుర్గమాత యొక్క విశిష్టతను భక్తులకు వినిపించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొన్నారు. అనంతరం రాత్రి సమయంలో గ్రామంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్దలతో డప్పువప్పుల్ల నడుమ శివసత్తుల పూనకాలతో అమ్మవారికి బోనాలు తీసుకవచ్చి గుడివద్ద ప్రదక్షిణలు చేసిన మహిళలు బోనాలు ఆలయ ప్రాంగణంలో పెట్టి మొక్కులు సమర్పించారు. ఆలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఏసీపీ డి.రఘుచందర్ ఆధ్వర్యంలో సీఐ రాఘవేందర్ సమక్షంలో ఎస్ఐలు వినయ్‌కుమార్, ప్రవీణ్ పర్యవేక్షణలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు పోకల శివకుమార్, ఆలయ ప్రధాన పూజారులు దుస్స రాజు, మొగిలి, ఆంజనేయులు, మారబయిన రవి, ఉత్సవ కమిటీ నిర్వాహకులు జడ్పీటీసీ బొల్లం మణికంఠ, ఎంపీటీసీ పెర్నె ఉష,రవి, పొరెడ్డి రాఘవరెడ్డి, సిహెచ్.శ్రీహరి, మర్నాల వెంకటరెడ్డి, శత్రాసి రాములు, చీమలపాటి శ్రీనివాస్, కల్నగూరి ప్రభాకర్, దుబ్బాక నాగేష్, వెంకటయ్య, మాజీ సర్పంచ్ చీమలపాటి మల్లాజి, రంగురాజు, అన్వేష్, హరీష్, మధు పాల్గొన్నారు.

## ఇంటర్‌లో సత్తాచాటిన ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థినులు




**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** ఇంటర్ పరీక్షా ఫలితాల్లో జనగామ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజుల ఒక ప్రకటనలో తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో కె.త్రివేణి 924మార్కులు సాధించగా, బైపీసీలో కె.పావని 887మార్కులు, సీఈసీలో ఎన్.శృతి 885, సిహెచ్.గ్రేస్ 885మార్కులు సాధించినట్లు తెలిపారు. ఒకేషనల్ విభాగంలో ఎంపీహెచ్‌డబ్ల్యు(ఎఫ్) గ్రూప్‌లో ఎ.సాహితి 988మార్కులు, జి.శృతి 978, సీఎస్ గ్రూప్‌లో పి.సంధ్య 969, డి.స్వాతి 927, సిజిటీ గ్రూప్‌లో ఎం.స్వాతి 915, బి.మౌనిక 904 మార్కులు సాధించినట్లు తెలిపారు. అదేవిధంగా జూనియర్ ఇంటర్ ఎంపీసీ గ్రూప్‌లో బి.కావ్య 391, బైపీసీలో కె.దీపిక 340, సీఈసీలో డి.లావణ్య 454 మార్కులు సాధించినట్లు తెలిపారు. అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ పి.మంజులతోపాటు అధ్యాపకులు రంగమ్మ, శ్వేత, అనురాధ, సంతోషి, సునిత, మీనా, మంజుల, వాణి,స్రవంతి, సంధూజ, యాదగిరి, సతీష్, రాజు, దేవేందర్, నిర్మలాదేవి అభినందించారు.

## ఆంజనేయస్వామి గుడిలో హోమం



**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :** మండలంలోని పామునూరు గ్రామంలో బుధవారం స్థానిక ఆంజనేయస్వామి ఆలయంలో 41రోజుల హనుమాన్ దీక్ష తీసుకున్న భక్తులు పూజారి నాగరాజు ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి విగ్రహానికి చందనం వేయించి ప్రతిసంవత్సరం లాగే ఈసంవత్సరం కూడా హోమం నిర్వహించారు. ఈసందర్భంగా పూజారి నాగరాజు మాట్లాడుతూ యజ్ఞం, ఆదిత్యా నవగ్రహ హోమం, రుద్రహవనము, లక్ష్మీహవనము చేస్తే స్వామివారి అనుగ్రహం పొందుతారని అన్నారు. ఈ హోమం చేసిన వారికి సమస్త సుఖాలు కలిగి మనసులో ఉన్న కోరికలు నెరవేరి ఆయురారోగ్యాలు కలుగుతాయని పేర్కొన్నారు. పంచభూతాలు, అష్టదిక్పాలకులను ఉపశమన పరచడానికి, కలియుగంలో ప్రజలు చెడుదారులకుపోకుండా మంచి దారులలో నడవడానికి ఈ యాగాలు ఉపయోగపడుతాయని తెలిపారు. అనంతరం తాళ్లపల్లి చెరుకుస్వామి భక్తులకు ప్రసాదం పంచి స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. ఈ యాగంలో స్వాములు ఇనుగాల సంపత్‌రెడ్డి, వంగ శ్రీనివాస్, దొంతురి రవి, తాళ్లపల్లి కిషోర్, ఇనుగాల రాజమ్మరెడీనడ, పొన్నరాజు, రాజిరెడ్డి, వెంకటరెడ్డి, రాంబాబు, రాహుల్, అశ్వితచంద్, సాహస్‌స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వెబ్‌పోర్టల్‌ను ప్రారంభించిన ఆర్డీవో



**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :** వయోవృద్దుల పోషణ కొరకు ఫిర్యాదులకై వెబ్‌పోర్టల్‌ను స్థానిక ఆర్డీవో కృష్ణవేణి బుధవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ దివ్యాంగులు, వయోవృద్దుల సంక్షేమ, ట్రాన్స్‌జెండర్స్ శాఖ డైరెక్టర్ శైలజ సూచనల మేరకు ఈ వెబ్‌పోర్టల్‌ను వాల్‌పోస్టర్‌ను ప్రారంభించడం జరిగిందన్నారు. నిరాధారణకు గురైన తల్లిదండ్రులు అలాగే వయోవృద్దుల పోషణ వారి సంరక్షణ చూసుకోనేటువంటి పిల్లలపై ఆన్‌లైన్‌లో సీనియర్ సిటిజన్ మెయింటనెన్స్ కేసులు వేసుకోవడానికి వెబ్‌పోర్టల్‌లో ఫిర్యాదు చేసుకోవాలని సూచించారు. వయోవృద్దులు మొబైల్ ద్వారా గాని ఇతర ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా గానీ వెబ్‌పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ వెబ్‌పోర్టల్‌లో నమోదైన ఫిర్యాదుల ఈ మోడలింగ్ సిస్టమ్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలియచేశారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారిని జయంతి, సీడీపీవో ఫ్లోరెన్స్, శ్రీప్రియ, సెక్షన్ సీనియర్ అసిస్టెంట్‌రాజు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు

చెన్నారావుపేట, మే 10, ప్రభాతవార్త

పదో తరగతి వార్షిక పరీక్షా ఫలితాల్లో పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సత్తాచాటారు. ఈ మేరకు బుధవారం విడుదలైన పది పరీక్షా ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల కంటే బిన్నంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ఈ మేరకు వివరాలను ఎంఇవో రత్నమాల వివరించారు. మొత్తం మండలంలో 339మంది విద్యార్థుల్లో 182మంది బాలురు, 130మంది బాలికలు మొత్తం 316 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అత్యధికంగా మండలంలోని ఉప్పరపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి కాసాని గణేష్, మోడల్ పాఠశాల విద్యార్థులు ఎం.అశ్విత, కే.భరణి, సిద్దార్థ హైస్కూల్ విద్యార్థులు బి.ప్రేమ్ సింగ్, ఎం.సందీప్, బి.వర్షితలు 9.7 పీజీఏ సాధించారన్నారు. అలాగే స్థానిక కస్తూర్బాగాంధీ బాలికల గురుకులంలో ఎం.సిరి, ఎస్.ఐశ్వర్య8.5, అలాగే అమీనా బాద్ పాఠశాలలో వేమునూరి కీర్తన 9.5, పర్వతగిరి శృతి 9.5, కూనమల్ల అక్షయ 9.3, బోడ మణిదీపిక 9.3 మాదాసి హైజాక్ పాల్ 9.2, దారావత్ సింధూజ, 9.2 దారావత్ ఉదయ్‌కిరణ్, పడిదెం నేహితలు 9.0 చొప్పున జీపీఏ సాధించినట్లు ప్రిన్సిపాల్ ప్రసన్నలక్ష్మి తెలిపారు. అలాగే కస్తూర్భాగాంధీ బాలికల గురుకులంలో మెరుగైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జ్యోతి తెలిపారు.

## అంధత్వాన్ని నిర్మూలించడమే కేసీఆర్ ధ్యేయం



దేవరుప్పుల, మే10 ప్రభాతవార్త :

తెలంగాణలో ఎలాంటి కంటి సమస్యలు లేకుండా అంధత్వాన్ని నిర్మూలించడమే రాష్ట్ర సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం అన్నారు. బుధవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో ప్రేమసదనం అనాథ వృద్ధ శరణాలయంలో వృద్ధులకు కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా కంటి పరీక్షలు నిర్వహించి కంటి సమస్యలు ఉన్న వారికి అద్దాలు, మందులు పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ రెడ్డిరాజుల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో నిర్వాహకులు బ్రహ్మాచారి, సంతోష్, కంటివెలుగు క్యాంప్ మెడికల్ ఆఫీసర్ డా.ఏల అనిల్‌కుమార్, అప్తాల్మిక్ ఆఫీసర్ బొబ్బిలి, క్యాంపు సూపర్‌వైజర్ భాగ్యశ్రీ, డాటాఎంట్రీ ఆపరేటర్ మేడ బద్రి, ఏఎన్‌ఎం సరిత, ఆశ వర్కర్లు శ్రీలత, ప్రేమలత, సునీత, ఉమ, అంగన్‌వాడీలు సువర్ణ, అన్నపూర్ణ, యాకమ్మ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శు లపై దాడి చేయడం సిగ్గుచేటు

**బిజెపి జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి**



ములుగు, మే 10, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సిగ్గుచేటని బిజెపి జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి అన్నారు. బిజెపి కార్యాలయంలో బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 13 రోజుల నుండి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శాంతి యుతంగా చేస్తున్న నిరసనలో బిఆర్ఎస్ నాయకులు దాడి చేయడం సరికాదని, వారిపై చట్టరీత్య చర్య తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్రాచారి, మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్, భూక్య జవహర్ లాల్, బిజెపి సీనియర్ నాయకులు అన్నపురెడ్డి ప్రమోద్ రెడ్డి, సిద్ధార్థ, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## గురిజాల గ్రామ జడ్పియస్‌యస్ విద్యార్థికి ఉత్తమ జీపీఏ

నర్సంపేట, మే 10, ప్రభాతవార్త



మండలంలోని గురిజాల గ్రామ జడ్పియస్‌యస్ పాఠశాలకు చెందిన శ్రీరామోజు శ్రీకృష్ణ నర్సంపేట మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో ద్వితీయ స్థానంలో 9.7 జిపిఏ సాధించారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకృష్ణ ప్రథమ స్థానం సాధించడం పట్ల గ్రామ సర్పంచ్ గొడిశాల మమత సదానందంగౌడ్ అభినందనలు తెలియజేసి సంతోషం వ్యక్తం చేశారు. ప్రథమ స్థానం సాధించడానికి విద్యార్థుల వెన్నంటి ఉండి. ఎప్పటికప్పుడు వారి యొక్క ప్రతిభను వెలికి తీయడంలో ముందున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందానికి కూడ అభినందనలు తెలియజేశారు.

## పదో తరగతి ఫలితాల్లో గౌతమి విద్యార్థుల విజయభేరి



నెక్కొండ, మే 10, ప్రభాతవార్త

పదో తరగతి ఫలితాల్లో గౌతమి విద్యార్థులు విజయబేరి మోగించారు. బుదవారం విడుదలైన పది ఫలితాల్లో గౌతమి విద్యానికేతన్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 10/10 జీపీఏతో యు.రితిక, 9.8/10 జీపీఏతో యండి అఫ్రీడ్, 9.7/10 జీపీఏతో యస్ విశాల్, కే. వివేక్. 9.5, యం.కావ్య9.5 జీపీలు సాధించి వంద శాతం ఉత్తీర్ణత సాధించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అనంతుల మురళీధర్, ప్రిన్సిపాల్ అనంతుల కల్పనా, ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యం అభినందించారు.

## జేపీఎస్‌లపై దాడులు హేయమైన చర్య

**బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి**



ములుగు, మే 10, ప్రభాతవార్త :

జూనియర్ పంచాయతీ కార్యదర్శులపై దాడులు హేయమైన చర్యగా ప్రజా సంఘాల జేఏసి ములుగు జిల్లా అధ్యక్షులు ముంజాల బిక్షపతి గౌడ్, కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ లు అన్నారు. తమ ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని శాంతి యుతంగా నిరసన చేస్తున్న వారిపై బిఆర్ఎస్ నాయకులు తీన్మార్ మల్లన్న టీం సభ్యులని దాడులకు దిగడం సరికాదని ఆయన తెలిపారు. దాడికి బాధ్యులైన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**పాలకుర్తి వార్త**

## కొనసాగుతున్న జీపీ కార్మికుల సమ్మె



దేవరుప్పుల, మే10 ప్రభాతవార్త :

జీపీ కార్యదర్శులు ఓపీయస్‌ల శాంతియుత నిరవధిక సమ్మె బుధవారం 13వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా సమ్మెకు ఎస్ఎస్ఎఫ్ మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాల్లో పనిచేస్తున్నటువంటి జీపీ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు కోరారు. కార్యక్రమంలో రాగల్ల ఉపేందర్, ఎంఎస్పీ జిల్లా నాయకులు గుర్రం శ్యాంసన్, తమ్మెల రవీందర్, రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనరన పైసా రాజశేఖర్, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షుడు చక్రపాని పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సోమశేఖర శతాకావిష్కరణ

పాలకుర్తి, మే10 ప్రభాతవార్త :

క్రీ.శే.ముదిగొండ విరూపాక్షయ్య రచించిన శ్రీసోమశేఖర శతకాన్ని మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సుమారు వందేళ్ల క్రితం నాటి శతకాన్ని వెలికితీసి సంపాదకులుగా వ్యవహరించిన డాక్టర్ శంకరమంచి శ్యాంప్రసాద్ కృషి చేసిన శ్రీ సోమేశ్వర శతకావిష్కరణను ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పీటీసీ పి.శ్రీనివాసరావు, దేవస్థానం చైర్మన్ రామచంద్రయ్యశర్మ బుధవారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పాలకుర్తి ప్రాంతంలో అద్భుతమైన సాహిత్యాన్ని సృష్టించిన కవులు, రచయితలున్నారని వారు అన్నారు. పాలకుర్తి, బమ్మెర, వల్మిడి క్షేరతాలను పర్యటన కేంద్రంగా తీర్చిదిద్దడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రస్థాయి సాహిత్యసదస్సు నిర్వహించడంలో శ్యాంప్రసాద్ సహకరించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాకాంతరావు, పార్టీ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్, జక్కుల రవీందర్, వీరమనేని వెంకటేశ్వరరావు, మామిండ్ల రమేష్ రాజా, జిలకర వెంకన్న, సాయి సందీప్, సోమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలను సందర్శించిన టిఎస్ఈడబ్ల్యూఐడిసి

ములుగు, మే 10, ప్రభాతవార్త :

మన ఊరు-మన బడి కార్యక్రమంలో భాగంగా జవహర్ నగర్ పాఠశాలలో జరిగిన పనులను తెలంగాణ రాష్ట్ర ఎడ్యూకేషన్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి బుధవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఓరుగంటి సునందను, ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రణితలను ఆయన అభినందించారు. అనంతరం శ్రీధర్ రెడ్డి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఎస్ఎంసి చైర్మన్ సామల సుహాసిని, నోడల్ అధికారి ప్రభాకర్, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తగా పనిచేస్తా:

-చంద కుమారస్వామి

ములుగు రూరల్ ప్రభాతవార్త:

మల్లంపల్లి గ్రామసర్పంచ్ చంద కుమార్‌స్వామి బీఆర్ఎస్ పార్టీ ఆదేశానుసారం మాత్రమే పని చేశానే తప్ప ఏనాడూ ఇసుక క్వారీలు, ఎర్ర మట్టి క్వారీల యజమానుల, ఎక్కడి నుండి ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని, కొంతమంది గిట్టని వారు నాపై లేనిపోని అబండాలు వేస్తున్నారు అని, అవి సరికాదనీ నేను బీఆర్ఎస్ పార్టీలో కనీసం కార్యకర్తగానైనా కొనసాగుతానని ఒక ప్రకటనలో తెలియజేశారు.

జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు



# వేజ్‌బోర్డు జాప్యంతో కార్మికులకు నష్టం

*కోల్‌బెల్ట్, మే10, ప్రభాతవార్త*

వేజ్‌బోర్డు జాప్యంతో పాటు డీపీ గైడ్‌లైన్స్ మూలంగా అధికారులకు, కార్మికులకు మద్య వేతనాల వ్యత్యాసం వస్తుందని సీఐటియు భూపాలపల్లి బ్రాంచీ కార్యదర్శి కంపేటి రాజయ్య అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని వద్ద బుధవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో కార్మికులను కలసి మాట్లాడారు. ఇప్పటికే వేజ్‌బోర్డు పరిష్కారం కావల్సి ఉండగా జాప్యం జరగటం వలన కార్మికుల వేతనాలు, అలవెన్స్‌ల విషయంలో నష్టం జరుగుతుందన్నారు. కోలిండియా యాజమాన్యం పూర్తిస్థాయి సమావేశాలు నిర్వహించి వేతన ఒప్పందంను అమలు చేయాలన్నారు. మరో వైపు కోలిండియా పరిధిలోని కోల్‌బ్లాక్‌లను వేలం వేయటం కోసం బీజేపీ ప్రభుత్వం కుట్రలు చేస్తుందని అన్నారు. కార్పోరేట్లకు అనుగుణంగా కార్మిక చట్టాలను మార్చి చట్టబద్దత లేని



లేబర్‌కోడ్‌లను తయారు చేసి అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని ఈ విషయంలో కార్మిక వర్గం దృష్టి సారించాలన్నారు. ఆదాయపుపన్నును రద్దు చేయకుండా కోలిండియాలో అలవెన్స్‌లను సింగరేణిలో అమలు చేయటం లేదని ఆరోపించారు. సింగరేణిలో మారుపేర్ల విషయంలో యాజమాన్యం సర్క్యులర్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు నారాయణ, శ్రీనివాస్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్ధిని అభినందించిన ప్రిన్సిపాల్

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*



భూపాలపల్లి పట్టణంలోని ఎస్ఆర్ డిజి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలో అత్యుత్తమ ఫలితాలను సాధించారు. పాఠశాలకు చెందిన నిమ్మతి శ్రీసాయి శివాని 10 జీపీఏ సాధించగా ప్రిన్సిపాల్ దిడ్డి సంజయ్ కుమార్ అభినందించారు. వార్షిక ఫలితాల్లో అత్యదిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్‌తో పాటు ఉపాద్యాయులు అభినందనలు తెలిపారు.

## ఈఎంఆర్ సంస్థ ఉద్యోగాలకు ధరఖాస్తు చేసుకోవాలి

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈఎంఆర్ఎస్ఐ 102 సంస్థలో ఉద్యోగాలకు ఈనెల 11వ తేదీలోపు ధరఖాస్తులు చేసుకోవాలని ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్ శివకుమార్, జిల్లా ప్రతినిధి ఎం నరేష్ విడుదల చేసిన ప్రకటనలో కోరారు. 10వ తరగతి పాస్ అయి 23 నుండి 35 ఏళ్ల వయస్సు కలిగి ఉండాలని, ఎల్ఎంవి కలిగి కనీసం మూడు సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలని, అధ్యర్థులు తమ సర్టిఫికెట్‌ల జిరాక్ట్ సెట్‌లను ఇంటర్వ్యూకు తీసుకురావాలని, వివరాలకు 9121232224, 9154269788 నెంబర్‌లలో సంప్రదించాలని కోరారు.

## సాప్‌లో వివరాలు పొందుపరచాలి

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*



సింగరేణి పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల మస్టర్లను సాప్‌లో పొందుపరచాలని డీజీఎం ఐటి హరిశంకర్ పర్సనల్ విభాగంకు చెందిన అధికారులకు సూచించారు. జీఎం కార్యాలయం సమావేశ మందిరంలో ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో హరిశంకర్ మాట్లాడారు. కాంట్రాక్ట్ కార్మికుల వివరాలు, నామినేషన్ తదితర వివరాలు ఇక నుండి మాన్యువల్‌గా కాకుండా సాప్‌లో ఎంట్రీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమీక్షలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జివల్ ప్రసాద్, డివైసీఎంఓ డాక్టర్ పద్మజ, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ బి శ్యాంప్రసాద్, అన్ని గనుల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## ఫోటో జర్నలిస్ట్ నూతన కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా తెలంగాణ ఫోటో జర్నలిస్ట్ అసోసియేషన్ నూతన కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు జి భాస్కర్ అధ్యక్షతన బుధవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. అధ్యక్షుడుగా జాలిగం రాజు, ఉపాధ్యక్షుడుగా సయ్యద్ ఇమ్రాన్, ప్రధాన కార్యదర్శిగా బండ మోహన్, కోశాధికారిగా కారుకూరి సతీష్, సహాయ కార్యదర్శిగా దండుగుల అశోక్, ప్రచార కార్యదర్శిగా తోట చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.



## మైనార్టీ రుణాల కోసం ఇంటర్వ్యూలు

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*

మైనార్టీ కార్పోరేషన్ ఆద్వర్యంలో 2022=23 ఆర్థిక సంవత్సరంకు గాను ఓబియంయంయస్‌లో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకున్న క్యాటగిరి 1,2 నిరుద్యోగ యువతి యువకులకు స్వయం ఉపాధి రుణాల అందించటం కోసం ఈ నెల 15న ఇంటర్వ్యూలు నిర్వహించటం జరుగుతుందని మన్సిపల్ కమీషనర్ అనిల్‌కుమార్ విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు బ్యాంకర్‌లచే ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నందున ధరఖాస్తు చేసుకున్న వారంతా అప్లికేషన్ ఫాం, పాస్‌పోటో, ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు, బ్యాంకు బుక్, కులం, ఆదాయం, నివాస దృవీకరణ పత్రాల జిరాక్స్‌లతో హాజరు కావాలని కోరారు.

## 10వ తరగతి ఫలితాల్లో జిల్లా 5వ స్థానం

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*

10వ తరగతి వార్షిక ఫలితాల్లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా 5వ స్థానంలో నిలిచింది. జయశంకర్ జిల్లాలో 3647 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలకు హాజరు కాగా 3451 మంది ఉత్తీర్ణత సాధించి 94.63 శాతం నమోదు చేయటం జరిగిందని జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ వెల్లడించారు. జిల్లాలో 3647 మంది పరీక్షలు రాయగా అందులో బాలురు 1832 మందికి 1724, బాలికలు 1815కు గాను 1727 మంది ఉత్తీర్ణత సాధించినట్లు, బాలురు 94.1, బాలికలు 95.15 శాతం నమోదు చేశారని తెలిపారు. పదవ తరగతి పరీక్షలలో ఫెయిల్ అయిన విద్యార్థులకు అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 14 నుండి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫేయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి మానసిక ఒత్తిడికి లోను కాకుండా జూన్ 14 నుండి నిర్వహించే పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఫెయిల్ అయిన విద్యార్థులు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా పరీక్ష ఫీజు సంబందిత పాఠశాలలకు చెల్లించాలని వారు పేర్కొన్నారు.

## రెగ్యూలర్ పత్రాలను అందజేసిన డిఎంఅండ్‌హెచ్‌ఓ

*భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యూలర్ చేయగా వారికి బుధవారం వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న 23 మందికి ఉత్తర్వులను అందజేశారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ దనసరి శ్రీరాం 23 మంది కాంట్రాక్ట్ కార్మికులకు క్రమబద్దీకరణ ఉత్తర్వులను పంపిణీ చేశారు. జిల్లాలో వైద్య ఆరోగ్య శాఖలో 17 మంది హెల్త్ అసిస్టెంట్‌లు, ముగ్గురు లాబ్ లెక్నిషియన్‌లు, ముగ్గురు ఫార్మసిస్టులను రెగ్యూలర్ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్‌జివో జిల్లా అద్యక్షుడు బూరుగు రవి, ములుగు జిల్లా అద్యక్షుడు జ్ఞానేశ్వర్‌సింగ్, ఇతర నాయకులు ఆర్ శ్యాంప్రసాద్, టి రవీందర్, పరమేశ్వర్, గోపిక్రిష్ణ, రజిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతగా జరిగిన ఎంజేపీ ప్రవేశ పరీక్ష

*భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ పాఠశాలల్లో 6,7,8 తరగతులలో మిగిలిన సీట్ల కోసం బుధవారం ప్రవేశ పరీక్ష నిర్వహించగా ఐదు కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించటం జరిగిందని కన్వీనర్ వెంకటేశ్వర్లు, జిల్లా విద్యాశాఖాధికారి ఎం రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ వెల్లడించారు. ఈ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారికి మెరిట్ లీస్ట్ ప్రకారం సీట్లను భర్తీ చేయటం జరుగుతుందని తెలిపారు.

## కలెక్టరేట్ ముందు ఎంఆర్‌పిఎస్ ధర్నా

*భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త*



దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను సస్పెండ్ చేయాలని ఎంఆర్‌పిఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అద్యక్షుడు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ దళిత బందులో అవినీతికి పాల్పడిన బిఆర్ఎస్ ఎంఎల్ఎలను పార్టీ నుండి సస్పెండ్ చేయాలని గత కొన్ని రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగించినప్పటికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోనందున కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టడం జరిగిందని వెల్లడించారు. దళిత బందు పథకంలో దళితుల నుండి డబ్బులు వసూలు చేయరాదని, అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని ప్రకటించి ఎటువంటి చర్యలు లేవన్నారు. అవినీతికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకునే వరకు ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని విజయ్‌కుమార్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి సురేష్, దోర్నాల భరత్, రవితేజ, చింతకుంట్ల కుమార్, శ్రీకాంత్, అంబాల వెంకటేష్, పూర్ణచందర్, గణపతి, రాజు, రాజ్‌కుమార్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పాదయాత్రగా కొండగట్టుకు వెళ్లిన స్వాములు

*భూపాలపల్లిరూరల్, మే10, ప్రభాతవార్త*



భూపాలపల్లి మండలం గొర్లవీడు గ్రామానికి చెందిన హనుమాన్ మాలాధారులు కొండగట్టుకు పాదయాత్రగా బుధవారం బయలుదేరి వెళ్లారు. గొర్లవీడుకు చెందిన హనుమాన్ మాలాదారులు గాజే రవీందర్, బొమ్మ రవీందర్, తాటికొండ పూర్ణమాచారి, చీరాల మహేష్, తోట చంద్రయ్య, ఉప్పుల రమేష్, జడల సంపత్, తూపుకూరి హరీష్‌లు పాదయాత్రగా తరలివెళ్లారు.

# కాంగ్రెస్ పార్టీలో అన్నివర్గాలకు సమన్యాయం



మహబూబాబాద్, మే10, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీలో అన్ని వర్గాలకు సమన్యాయం జరుగుతుందని మహబూబాబాద్ కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ నాయకులు డాక్టర్ మురళినాయక్ అన్నారు. బుధవారం టిపిసిసి రేవంత్‌రెడ్డి, డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డిల పిలుపుమేరకు యూత్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్పరెడ్డి ఆదేశాలతో ప్రియాంకగాంధీ ప్రకటించిన ఐదు అంశాలతో కూడిన మేనిఫెస్టో పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ కోసం మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, వారి కుటుంబానికి నెలకు రూ.25వేల పెన్షన్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే దాదాపు 2లక్షల ఖాళీ ఉద్యోగాలను భర్తీచేస్తామని, నిరుద్యోగులందరికి నెలకు రూ.4వేల భృతి అందిస్తామన్నారు. ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను మాఫీ చేస్తామన్నారు. తెలంగాణను నిరుద్యోగరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దుతామన్నారు. మెరుగైన విద్య, వైద్యాన్ని అందిస్తామన్నారు. యూత్ కమీషన్‌ను ఏర్పాటు చేసి రూ.10లక్షల వరకు వడ్డీలేని రుణసదుపాయాలు కల్పిస్తామన్నారు. అమెరికాలోని ఐఎంజి అకాడమి తరహాలో దేశంలో అన్ని వసతులతో కూడిన ప్రపంచస్థాయి క్రీడా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసి గ్రామీణ క్రీడాకారులను ప్రొత్సహించడం జరుగుతుందన్నారు. బాసరలోని రాజీవ్‌గాంధీ ఐఐటి తరహాలో నాలుగు నూతన ఐఐటిలను ఏర్పాటు చేసి గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రప్రభుత్వం సిఎం కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగిపోయారని, రాష్ట్రంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని ధ్వజమెత్తారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలందరు కాంగ్రెస్‌పార్టీకి అండగా ఉంటారని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు గంధసిరి శ్రావన్, యువజన టౌన్ అధ్యక్షుడు కమలేందర్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు గార్లపాటి సాయితేజ, వార్డు కౌన్సిలర్లు కోడి శ్రీను, నాగలోక్ష్మి, భూక్య రవి, సునిత, చంటి, సురేష్, చిట్టం వెంకన్న, వీరస్వామి, శివ, జమీల్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిరుపేదలకు వైద్యం అందించేందుకే బస్తీ దవాఖాన



మహబూబాబాద్, మే10, ప్రభాతవార్త

రాష్ట్రంలోని నిరుపేదలందరికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా బస్తి ధవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు అన్నారు. బుధవారం క ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్‌తో కలసి స్నిగల్ కాలనీలో ఏర్పాటు చేసిన బస్తి ధవాఖానను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హరీష్‌రాజ్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. కాలనీల ప్రజలందరికి వైద్యం అందేలా బస్తి ధవాఖాన ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిఎం కేసీఆర్ నిరుపేదలను దృష్టిలో పెట్టుకొని వారందరికి అందుబాటులో ఉండలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో పల్లె ధవాఖానాలు, బస్తి ధవాఖానాలతోపాటు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని తెలిపారు. కార్పోరేట్ ఆసుపత్రులకు దీటుగా బస్తి ధవాఖానాలు ఏర్పాటు చేశామన్నారు. నిత్యం వైద్యులు అందుబాటులో ఉంటారని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి.ఫరీద్, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు మార్నేని వెంకన్న, కౌన్సిలర్ ఎడ్ల వేణు, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ వెంకన్న, ఉత్తమ కళారత్న అవార్డు గ్రహిత మంగళపల్లి కన్న, డిప్యూటి డియంహెచ్‌వో ఉమాగౌరి, డాక్టర్ అంబరీష, డిపిఒ రుక్ముద్దిన్, డిప్యూటి డెమో కెవి రాజు, డాక్టర్ శివ, హెచ్‌ఈవో రామకృష్ణ, వైద్యసిబ్బంది, ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసులపై ప్రజలకు నమ్మకం కలిగించాలి



మరిపెడ, మే10, ప్రభాతవార్త

పోలీసులపై నమ్మకం కలిగించే విధంగా స్నేహపూర్వకంగా వెలుగుతూ చట్టాలను, న్యాయాన్ని, ధర్మాన్ని కాపాడే పూర్తి బాధ్యత పోలీసులపై ఉందని ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ అన్నారు. బుధవారం సిఐ ఎన్.సాగర్ ఆధ్వర్యంలో పోలీస్‌స్టేషన్ ఆవరణలో నూతన పోలీస్‌స్టేషన్ భవన నిర్మాణానికి జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్‌తో కలసి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో పోలీస్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు సిఎం కేసీఆర్ ఎనలేని కృషిచేస్తూ, రాష్ట్రంలో పోలీస్‌శాఖలో ఉన్న ఖాళీలను పూర్తిస్థాయిలో భర్తీ చేస్తున్నారన్నారు. ప్రతి పోలీస్ ఫ్రెండ్లీ పోలిసింగ్ నిర్వహిస్తూ విదులను సక్రమంగా నిర్వర్తించి ప్రజల్లో మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేసేందుకు మరింతగా కృషిచేయాలని ఆకాంక్షించారు. నాలుగు జిల్లాల కూడలిలో ఉన్న మరిపెడలో అక్రమ వ్యాపారాలకు తావులేకుండా గట్టి నిఘా పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారదరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ సిందూరకుమారి, మాజి ఒడిసిఎంఎస్ చైర్మన్ కుడితి మహేందర్‌రెడ్డి, బిఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, అచ్యుతరావు, మాజీ ఎంపిపి వెంకన్న, ఎస్సై పవన్‌కుమార్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిల్లర కంటాల దందా-రైతులను మోసం చేస్తున్న దళారులు



మహబూబాబాద్, మే10, ప్రభాతవార్త

జిల్లాకేంద్రంలో చిల్లర కంటా దందా రోజురోజుకు విపరీతంగా పెరుగుతూ రైతులను మోసం చేస్తున్నారు. సమీపంలో ఉన్న వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న ఒ పాతబిల్డింగ్‌లో యదెచ్ఛగా చిన్న కంటాలతో రైతుల వద్ద సరుకును విక్రయిస్తూ కాంటాలో మోసం, రైతుకు ఇచ్చే డబ్బుల నుండి పర్సంటేజ్ రూ.3నుండి 5వరకు కటింగ్ చేసి ఇస్తున్నారు. మార్కెట్ సమీపంలో ఉన్న నర్సంపేట రోడ్‌లో బడా వ్యాపారి చిల్లర దుకాణం పేరుతో రైతులను మోసం చేస్తున్నారు. ప్రతిరోజు ఉదయం మార్కెట్ గేటు ముందు నిలబడి మా దుకాణం వద్దకు వస్తే తొందరగా కాంటాలు పెట్టి తొందరగా డబ్బులు ఇస్తామని రైతులను మభ్యపెట్టి వారిని నిండా ముంచెస్తున్నారు. రైతులు వాననకా, ఎండనకా కష్టించి పండించిన పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి విక్రయిద్దామంటే మద్యలోనే దళారులు ఎదురై రైతులను మోసం చేస్తున్నారు. ఇలా చెప్పుకుంటూ పోతే మహబూబాబాద్ జిల్లాకు నాలుగు వైపుల బయ్యారం వైపు, మరిపెడవైపు, కేసముద్రంవైపు, తొర్రూరు వైపు, కురవి వైపు విపరీతంగా యదేచ్ఛగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. వారికి కనీసం లైసెన్స్ కూడా ఉండదు. దాంతో వారిని ఎవరు ఏం చేయలేరనే దీమాతో ఇష్టారీతిలో రైతుల సరుకులను కొంటూ సొమ్ముచేసుకుంటున్నారు. చిల్లర కాంటాల ద్వారా ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా తగ్గుతుంది. ఒక క్వింటాకు 5,6కేజీల తేడా వస్తుందని కొంతమంది రైతులు ఆరోపిస్తున్నారు.

### -మార్కెట్ చైర్మన్ వివరణ:



చిల్లర కంటా దందా మా దృష్టికి రాలేదని వస్తే వారిపై ఉక్కు పాదం మోపుతామని హెచ్చరించారు. రైతులను మార్కెట్‌కు రానియకుండా మద్యలో అడ్డుకుంటే వారిపై కేసులు పెట్టడానికి కూడా వెనుకాడబోమని స్పష్టంచేశారు. మార్కెట్ చుట్టూపక్కల చిల్లర వ్యాపారస్థులు కనబడితే వారిపై కూడా చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతులు మద్య దళారులను నమ్మి మోసపోవద్దని నేరుగా మార్కెట్‌కు వచ్చి తమ సరకులను విక్రయించి మద్ధతుధర పొందాలని సూచించారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పది ఫలితాల్లో బాలికల హవా



మహబూబాబాద్, మే10, ప్రభాతవార్త

రాష్ట్రంలో విడుదలైన పది పరీక్షల ఫలితాల్లో మహబూబాబాద్ జిల్లాలో బాలికల హవా కొనసాగిందని డిఈవో రామారావు తెలిపారు. జిల్లాలో మొత్తం 11720మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయగా అందులో 1049మంది ఫెయిల్ అయ్యారని తెలిపారు. బాలురు 90.27 ఉత్తీర్ణత శాతం రాగా, బాలికలకు 91.87ఉత్తీర్ణత సాదించినట్లు పెర్కొన్నారు. జిల్లాలో మొత్తం 91.05శాతం ఉత్తీర్ణత సాదించినట్లు డిఈవో తెలిపారు. ఫెయిల్ అయిన వారు ఈ నెల 16లోపు పరీక్ష ఫీజు చెల్లించాలన్నారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాదించిన విద్యార్థులకు, వారికి తొడ్పాటు అందించిన ఉపాద్యాయులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు.

## పదిలో ప్రభుత్వ బడుల విద్యార్థుల ప్రభంజనం



మహబూబాబాద్ రూరల్, మే10, ప్రభాతవార్త

సమాజంలో విద్యను వ్యాపారంగా మలుచుకొని కొంతమంది బోదిస్తుంటే ప్రభుత్వం విద్యాశాఖలో కల్పిస్తున్న మెరుగైన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్ధినివిద్యార్థులు ఈ విద్యాసంవత్సరం ప్రకటించిన పదొవ తరగతి ఫలితాలలో ఉత్తీర్ణత సాదించారు. దానిలో భాగంగానే బుధవారం ప్రకటించిన పది ఫలితాల్లో మండలంలోని కంబాలపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలతోపాటు ఇతర గ్రామాల్లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ఉత్తమ ఫలితాలు సాదించారు. దీంతో పాఠశాల ప్రధానోపాద్యాయులు ఎస్.రమేష్‌బాబుతోపాటు విద్యాకమిటీ చైర్మన్ పి.చిరంజీవి, ఉపాద్యాయులు విష్ణువర్ధన్, శ్రీధర్‌రెడ్డి, వెంకట్రాంనర్సయ్య, గురునందనరావు, నరేష్‌కుమార్, ఉప్పలయ్య, సతీష్‌కుమార్ తదితరులు విద్యార్థులను అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకొవాలన్నారు.

## బొడ్రాయి పునప్రతిష్టకు శంకుస్థాపన




కురవి, మే10, ప్రభాతవార్త

మండలకేంద్రంలో బొడ్రాయి పునప్రతిష్ట కార్యక్రమం జూన్ 5,6వ తేదీలలో నిర్వహించనుండగా అందులో భాగంగా బుధవారం బొడ్రాయి పునప్రతిష్టకు బుక్క స్వాతివీరన్న దంపతులు శంకుస్థాపన చేశారు. గ్రామప్రజలు అధికసంఖ్యలో పునప్రతిష్టకు తనవంతు కృషిచేసిన బుక్కస్వాతివీరన్న దంపతులను పలువురు అభినందించారు. బొడ్రాయి పునప్రతిష్ట కార్యక్రమం సవ్యంగా జరిగేలా ప్రజలందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నూతక్కి పద్మానర్సింహరావు, ఎంపిటిసి చిన్నం భాస్కర్, పలువురు గ్రామపెద్దలు, ప్రజలు పాల్గొన్నారు.

# బాలాజీ మిల్లుపై చర్యలు తీసుకోవాలి : రైతులు

**నెల్లికుదురు, మే 10, ప్రభాతవార్త**



రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న కేసముద్రం బాలాజీ రైస్ మిల్లు యాజమాన్యంపై అధికారులు చర్య తీసుకోవాలని రైతులకు న్యాయం చేయాలని రైతులు బత్తిని మల్లయ్యతోపాటు పలువురు రైతులు డిమాండ్ చేస్తున్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లా డుతూ.... మండల కేంద్రంలోని వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో వరిధాన్యంను గత 28న పెట్టగా సదరు మిల్లుకు పంపించారన్నారు. మిల్లు యాజమాన్యం వరిధాన్యం అదే రోజు దిగుమతి చేసుకున్నప్పటికి, నెల్లికుదురు కొనుగోలు కేంద్రంనుండి మే 2న టాబ్‌లో ఎంట్రి చేయగా, తిరిగి మిల్లువారు దిగుమతి చేసుకున్నట్లు సంబందిత ట్రక్కు చీటిలు ఇవ్వకపోవడం అనే నిర్లక్ష్యంతో గత 15రోజులుగా కిందట వరిధాన్యం డబ్బులు నేటి వరకు పడటం లేదన్నారు. మిల్లు యాజమాన్యం వెంటనే ట్రక్‌చీటిలు ఇస్తే ఇప్పటికి ఎప్పుడో డబ్బులు పడేవని, కేవలం మిల్లు యాజమాన్యం నిర్లక్ష్యమే రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఇంతేకాకుండా ప్రభుత్వం 1,2 రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమచేస్తుందనే పేరు ఈలాంటి మిల్లు నిర్లక్ష్యంతో ప్రభుత్వం విధానం అబాసుపాలౌతుందన్నారు. అధికారులు స్పందించి సంబందిత మిల్లు యాజమాన్యంపై చర్యలు తీసుకుని రైతుల డబ్బులు చెల్లించే విదంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మున్సిపల్ అంగడి వేలం వాయిదా

**తొర్రూరు రూరల్, మే 10, ప్రభాతవార్త**



మున్సిపల్ కేంద్రంలో పశువుల రహదారి సింగిల్ టెండర్ ఉన్నందున అంగడి వేలాన్ని రద్దు చేస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రాంచంద్రయ్య, వైస్‌చైర్మన్ జినుగ సురేందర్‌రెడ్డిలు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మేకలు, గొర్రెలు నాలుగు సీల్ టెండర్లు వచ్చినందున అప్సెట్‌ప్రైస్ రీచ్ కానందున దీనిని కూడా వాయిదా వేయడం జరిగిందన్నారు. కమెల రెండు టెండర్లు వచ్చినందన రద్దు చేశామన్నారు. మరల తిరిగి ఈ నెల 15న అంగడివేలం నిర్వహించడం జరుగుతుందని ఆసక్తిగలవారు శనివారం సాయంత్రం 5గంటల లోపు తమ డీడీలను మున్సిపాలిటీ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ శ్రీనివాసరావు, కౌన్సిలర్‌లు గజానంద్, శంకర్, కొలుపుల శంకర్, నాయకులు కర్నె నాగరాజు, దొంగరి శంకర్, సినియర్ అసిస్టెంట్ రాజయ్య, వెంకట్రాంనర్సయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

**తొర్రూరు రూరల్, మే 10, ప్రభాతవార్త**



బాధిత కుటుంబాలకు అన్నివిదాలా అండగా ఉంటామని వెంకటాపురం సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన గిరగాని పిచ్చమ్మ కుటుంబానికి బుధవారం 50కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆశీస్సులతో గ్రామ ప్రజలకు అన్నివిదాలుగా అండగా ఉంటామన్నారు. పిచ్చమ్మ అనారోగ్యంతో మృతిచెందడం బాధకరం అన్నారు. కుటుంబ సభ్యులను ఓదార్చి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఆయన వెంట బిఆర్‌ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు బలగాని శ్రీనివాస్, మొగుళ్ల వెంకటసోమయ్య తదితరులు ఉన్నారు.

## మండలంలో పర్యటించిన డీఆర్‌డివో పిడి విజయలక్ష్మి

**లోకేశ్వరం, ప్రభాతవార్త :**

లోకేశ్వరం మండలంలోని మన్మద్, కనకాపూర్, గొడిసెర, బాగాపూర్, పంచగుడి, దర్మోరా, గ్రామాలలో బుధవారం డిఆర్‌డివో పీడి విజయలక్ష్మి ఆకస్మికంగా పర్యటించి పల్లె ప్రకృతి వనాలు, ఉపాధిహామీ పనులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న హరితహారం కార్యక్రమానికి మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో మొక్కలను సిద్దంగా ఉంచాలని అన్నారు.

## 10 ఫలితాల్లో సత్తాచాటిన సిద్ధార్థ పాఠశాల

**తొర్రూరు రూరల్, మే10, ప్రభాతవార్త**



పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాదించినట్లు సిద్ధార్థ పాఠశాల సోసైటి చైర్మన్ ముత్తినేని సోమేశ్వర్‌రావు, కరస్పాండెంట్ ముత్తినేని జయప్రకాష్‌లు బుధవారం తెలిపారు. పాఠశాలకు చెందిన దివిల శ్రీనిధి 9.5జిపిఏ సాదించిందని పెర్కొన్నారు. పదిమందికి పైగా 9జిపిఏ కి పైగా సాదించారన్నారు. అత్యధిక గ్రేడ్ సాదించిన శ్రీనిధికి పుష్పగుచ్చం అందజేసి మిఠాయిలు తినిపించి అభినందించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమిష్టి కృషి, ఓరియంటెడ్ ప్రొగ్రామ్స్ వల్లే ఉత్తమ ఫలితాలు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రభాకర్, రాజు, భానుచందర్, తోట రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఇంచార్జ్‌ల పాలనతో ప్రజల ఇక్కట్లు

**దంతాలపల్లి, మే10, ప్రభాతవార్త**

నూతన మండలంగా దంతాలపల్లి మండలం ఏర్పడి ఏడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ మండలంలో ఇప్పటికీ ఇంచార్జ్ అధికారుల పరిపాలన నడుస్తుందనడంలో సందేహంలేదు. గతంలో నర్సింహులపేట మండలంలో ఉన్న దంతాలపల్లిని ప్రత్యేక మండలంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అట్టి శ్రద్ధను రెగ్యులర్ అధికారులను నియమించడంలో చూపించలేదు. ముఖ్యంగా రెవెన్యూ, వ్యవసాయశాఖలల్లో పూర్తిస్థాయి అధికారులను నియమించకపోవడంతో ప్రజాప్రతినిధులు పలుమార్లు మండలసభలో గగ్గోలు పెట్టిన సందర్భాలున్నాయి. నిత్యం ప్రజలకు అందుబాటులోఉండే సరైన అధికారులు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అలాగే వ్యవసాయ అధికారి రైతులకు అందుబాటులో లేకపోవడంతో పంటల బీమా, రైతు బీమా తదితర సమస్యలు ఎవరికి చెప్పాలో అర్థంకావడం లేదని రైతులు వాపోతున్నారు. ఇటీవల అకాల వర్షాలతో పంటనష్టపోయిన రైతుల నివేదిక తయారు చేయడంలో మండలాధికారి లేకపోవడంతో రైతులు తమకు నష్టపరిహారం అందలేదని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పూర్తి స్థాయి ఉద్యోగులను నియమించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎంసెట్ మొదటి రోజు పరీక్ష

**రామగిరి - ప్రభావార్త**

ఎంసెట్ పరీక్ష మొదటి రోజు జెఎన్‌టియుహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ప్రశాంతంగా ప్రారంభమైయ్యాయి. వీటిలో అగ్రి ఫార్మసీకి చెందిన పరీక్ష రెండు సెషన్లలో జరుగగా 90శాతం మంది విద్యార్థులు హాజరైయ్యారు. మొదటి సెషన్లో 99మంది విద్యార్థులకు గాను 10మంది గైర్హాజరైయ్యారు. కాగా 90శాతం మంది పరీక్ష రాసారని ప్రిన్స్‌పాల్ విష్ణువర్థన్ తెలిపారు. పరీక్ష కేంద్రం వద్ద ఏలాంటి సంఘటనలు జరుగకుండా ఎస్సై రవిప్రసాద్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# తొర్రూరు వార్త

## గురుకుల పాఠశాలలో 92% ఉత్తీర్ణత

**ఇనుగుర్తి, మే 10, ప్రభాతవార్త**



మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో 92 %విద్యార్థినీలు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ విజల లలిత తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ...పాఠశాలకు చెందిన అంజన ప్రియ 9.7 జిపిఏతో మండలంలో మొదటి స్థానాన్ని కైవాసం చేసుకున్నట్లు తెలిపారు.

## 10వ తరగతి ఫలితాల్లో 92 % ఉత్తీర్ణత

**నెల్లికుదురు, మే 10, ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రకటించిన 10వ తరగతి ఫలితాల్లో మండల వ్యాప్తంగా ఉన్న 9 ఉన్నత పాఠశాల్లో కలిపి సంయుక్తంగా 92 % ఉత్తీర్ణత సాధించినట్లు స్థానిక ఎంఈఓ గుగులోతు రామునాయక్ తెలిపారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సంబందిత పాఠశాలల ఫలితాలు ఇలా ఉన్నాయి....మండలంలోని 9 పాఠశాలల నుండి 377మంది విద్యార్థులు పరిక్షలకు హాజరుకాగ 349మంది ఉత్తీర్ణత సాధించడంతో 92 % ఉత్తీర్ణత నమోదైందన్నారు. అదే విదంగా మండలంలోని అలేరు ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థిని సిఎచ్ సాత్విక 10/10 జిపిఏ సాధించినట్లు తెలిపారు.

## ఆరోగ్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**తొర్రూరు రూరల్, మే 10, ప్రభాతవార్త**



ఆరోగ్య శిభిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాటేడు గ్రామ సర్పంచ్ వల్లపు శోభయాకయ్య తెలిపారు. బుధవారం మండలంలోని మాటేడు గ్రామంలో నోధ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం నిర్వహించారు. డాక్టర్ ఇజ్జగాని రాంబాబు పర్యవేక్షణలో స్థానికులకు బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాంబాబు మాట్లాడుతూ.. వేసవికాలంలో వడదెబ్బకు గురికావోద్దని ఆరోగ్యాన్ని రక్షించుకోవాలని సూచించారు. ఉరుకుల పరుగల జీవితాల్లో ప్రజలు ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారని, ఆరోగ్యంపై దృష్టిసారించాలన్నారు. పెద్ద ఆరోగ్య సమస్య వస్తే హైద్రాబాద్, వరంగల్‌కు వెళ్లేవారని ఇప్పుడు ఆ సమస్య లేదని తొర్రూరులో కార్పోరేట్‌స్థాయి వైద్యం అందుబాటులోకి వచ్చిందని ప్రజలు వైద్యసేవలను సద్వినియెగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యుడు మహేష్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థినిని అభినందించిన శ్రీనుబాబు

**కమాన్‌పూర్,( మంథని ) - ప్రభాతవార్త**



ఇంటర్ పరీక్ష ఫలితాల్లో మంథని డివిజన్ కమాన్‌పూర్ ప్రభుత్వ జూని యర్ కళాశాలలో బైపిసిలో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించిన రాదా రపు శ్రీనిధిని బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు దుద్దిళ శ్రీనుబాబు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థినికి ఆయన శాలువకప్పి సన్మానించారు. శ్రీనిధి ఇంటర్ బైపిసి ప్రథమ సంవత్సరంలో 440 మార్కులకు గాను 434మార్కులు సాధించింది. ఈ సందర్భంగా శ్రీనుబాబు మాట్లాడుతూ భావి భారత నిర్మాణానికి నేటి విద్యార్థులు పునాదులుని విద్యార్తులు తమకు నచ్చిన రంగంలో ఎదగటానికి కష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధిస్తారన్నారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సిలో 76 శాతం ఉత్తీర్ణత

# మండల టాపర్లుగా ఆరుగురు

**గూడూరు, మే 10, ప్రభాతవార్త**

మండలంలో ఎస్ఎస్ఎస్ విద్యార్థుల ఉత్తీర్ణత శాతం 76.28గా నమోదైంది. మండలం లో ఆరు జెడ్పీ ఉన్నత పాఠశాలలు, నాలుగు ఎహెచ్ఎస్లు, మూడు కెజిబివి, జెబిపిఎస్, టిడబ్ల్యుఆర్ఇఐ గురుకులాలు, ఒక ప్రైవేటు పాఠశాల నుండి మొత్తం 506 మంది విద్యార్థులు ఎస్ఎస్సి పరీక్షలకు హాజరు కాగా బుధవారం వెలువరించిన ఫలితాల్లో 386 మంది ఉతీ_ర్ణులయ్యారు. ఇందులో ప్రైవేటు విద్యాలయానికి (అరవింద) చెందిన ముగ్గురు ఎ ం.రక్షిత, కె.రాజు, సిహెచ్ అఖిల్లు 9.8 జెపిఎతో మండల టాపర్లుగా నిలవగా ప్రభుత్వ విద్యా సంస్థల నుండి మ(్రిమిట్ట మహాత్మా జ్యోతీబా పూలే గురుకుల విద్యాలయ విద్యార్థిని బి.చందన 9.7 జిపిఎతో, టిడబ్ల్యు ఎహెచ్ఎస్ సీతానాగారం విద్యార్థి బి.బాల రాజు, దామరవంచ గిరిజన గురుకులం విద్యార్థి వి.చంటిలు 9.5 జిపిఎతో, పొనుగోడు జెడ్పీ హైస్కూల్కు చెందిన జి.రాహుల్ 9.3 జిపిఎతో మండల టాపర్లుగా నిలిచారు. మొత్తంగా వచ్చిన ఫలితాల పరిస్థితి చూస్తే ప్రైవేటు పాఠశాలను మినహాయించి జెబిపిఎస్ 94 శాతం, దామరవంచ గురుకులం 88 శాతం ఫలితాలు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. అయితే మండలంలోని 14 పాఠశాలల్లో ఏ





పాఠశాల నుండి కూడా నూరు శాతం ఉత్తీర్ణత సాధించకపోవడం గమనార్హం! ఎస్ఎస్సి ఫలితాల వివరాలను మండల విద్యావనరుల కేంద్రం అధికారులు ప్రకటించారు.

# కార్మికులకు ద్విచక్రవాహనాలు ఇవ్వాలి




**కేసముద్రం, మే 10, ప్రభాతవార్త**

భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ద్విచక్రవాహనాలు, పనిముట్లు పంపిణి చేయాలని ఎఐసిటియు జిల్లా అధ్యక్షుడు కంచ వెంకన్న డిమాండ్ చేసారు. ఈమేరకు ఆ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో బుధవారం కేసముద్రం అంబేడ్కర్ సెంటర్లో తమ డిమాండ్లతో కూడిన ప్లకార్డులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం భవన నిర్మాణ కార్మికులకు వెంటనే వాటిని అమలు పరచేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా మాటలతో కాలం వెళ్లదీసే ప్రయత్నం చేస్తున్నారన న్నారు. ప్రభుత్వం స్పందించకుంటే వాటిని సాధించుకోవడం కోసం దశల వారీ పోరాటాలకు తమ కార్మిక సంఘం కార్యాచరణ చేపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్య భవన నిర్మాణ కార్మిక సమాఖ్య మండల కార్యదర్శి ఎస్కె సలీం, బోలకొండ సూరయ్య, కీర్తి కొమురయ్య, పి.జానీ, బానోతు బిచ్చు, ఎంసిపిఐయు జిల్లా కమిటి సభ్యుడు జాటోతు బిచ్చానాయక్ పాల్గొన్నారు.

## ఆత్మహత్యలకు పాల్పడవద్దు

### సిఐ యాసిన్



**గూడూరు, మే 10, ప్రభాతవార్త**

తాజాగా విడుదలైన ఇంటర్మీడియట్, ఎస్ఎస్సి ఫలితాల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు నిరుత్సాహానికి గురై తొందరపాటుతో ఆత్మహత్యలకు పాల్పడవద్దని గూడూరు సిఐ యాసిన్ కోరారు. మరణం అన్నిటికి పరిష్కారం కాదని అన్నారు. ఫలితాల్లో ఎక్కువ మార్కులు సాధించలేకపోయినా, ఉత్తీర్ణులు కాలేకపోయినంత మాత్రాన ఏదో కోల్పోయామనే భయాందోళనలు, నిరాశ నిస్పృహలకు లోను కావద్దని అన్నారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు కూడా తమ పిల్లల కదలికలను గమనించాలని, పాస్ కాలేదని పిల్లలను నిందిస్తూ ఇబ్బందులకు గురి చేయవద్దని కోరారు. వారు అధైర్య పడకుండా ధైర్యాన్ని నూరిపోసి వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రయత్నించాలన్నారు. మళ్లీమళ్లీ పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందని వారికి నచ్చజెప్పి ఆ దిశగా కార్యోన్ముఖులను చేయాలని సూచించారు.

## కొనసాగుతున్న విఓఎల సమ్మె



**గూడూరు, మే 10, ప్రభాతవార్త**

తమను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ గూడూరు మండలంలోని ఐకెపి విఓఎలు కొనసాగిస్తున్న నిరవధిక సమ్మె బుధవారం నాటికి 24వ రోజుకు చేరుకుంది. గత నెల 17 నుండి సమ్మెలో పాల్గొన్న విఓఎలు మండల పరిషత్ కార్యాలయ సమీపంలో టెంటు వేసుకొని ప్రతి నిత్యం అ ందులో బైఠాయిస్తున్నారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ నినదిస్తున్నారు. పలు రూపాల్లో నిరసనలు తెలియజేస్తున్నారు. కాగా బుధవారం నియోజకవర్గ స్థాయి పిలుపులో భాగంగా మహబూబాబాద్ తరలివెళ్లిన విఓఎలు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.

## ఎన్ఎఫ్హెచ్సి ద్వారా వేసవి తరగతులు

**గూడూరు, మే 10, ప్రభాతవార్త**

హైస్కూల్, కళాశాలల విద్యార్థులకు ఎన్ఎఫ్హెచ్సి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గణితం సబ్జెక్ట్లో ఆన్లైన్ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఫౌండర్ ఎం.మోహన్ తెలిపారు. తమ సంస్థ చేపడుతున్న విద్యార్థి సంక్షేమ కార్యక్రమాలలో భాగంగా ఈ ఆన్లైన్ తరగతుల నిర్వహణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గణితం సబ్జెక్టుపై ప్రేరణ, కెరీర్ మార్గదర్శకత్వం, అదనపు పాఠ్యాంశ కార్యకలాపాలపై కూడా ప్రముఖ విద్యావంతుల ఉపన్యాసాలు ఉంటాయన్నారు. తరగతులు ప్రతి శని, ఆదివారల్లో ఆరు వారాల పాటు అందించనున్నామని, 7వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్యూషన్ తరగతులు ముగిసిన తర్వాత కూడా వారాంతాల్లో తమ సంస్థ ఎల్లప్పుడు అందుబాటులో ఉంటుందని, కెరీర్ గైడెన్స్ కొరకు మార్గ నిర్థేశనం చేయడానికి, విద్యాపరమై అంశాలపై సహాయం చేయడానికి కృషి చేస్తుందన్నారు.

## గూడూరులో 15 నుండి సిఎం టోర్ని క్రీడోత్సవాలు

**గూడూరు, మే 10, ప్రభాతవార్త**

గూడూరు మండల స్థాయి సిఎం కప్-2023 క్రీడోత్సవాలు ఈనెల 15 నుండి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ రోజారాణి తెలిపారు. గూడూరు బాలుర ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈ క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ క్రీడోత్సవాల్లో కోకో, వాలీబాల్, కబడ్డీతో పాటు అథ్లెటిక్స్, ఫుట్బాల్ క్రీడలు కూడా ఉంటాయని తెలిపారు. మండలంలో ఆసక్తి గల మహిళా, పురుష క్రీడాకారులు ఈనెల 13లోపు తమ పేర్లను ఆయా విభాగాల స్పోర్ట్స్ అధికారుల వద్ద నమోదు చేసుకోవాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే సీతక్క పరామర్శ



**గంగారం, మే 10, ప్రభాతవార్త**

మండలంలోని పుట్టలభూపతి గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సోలం వీరస్వామి ఇటీవల మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క బుధవారం పరామర్శించి ఆర్థికసాయమందించారు. వారిని ఓదార్చి ధైర్యం చెప్పారు. పోలీస్ శాఖలో సేవలందించిన వీరస్వామి కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. ఎమ్మెల్యే వెంట పార్టీ మండల అధ్యక్షులు జాడి వెంకటేశ్వర్లు, వజ్జ సారయ్య, ఎంపిపిలు సువర్ణపాక సరోజనజగ్గారావు, బానోతు విజయరూప్సింగ్, జడ్పిటీసిలు ఈసం రమసురేష్, పులుసం పుష్పలతశ్రీనివాస్, సర్పంచ్లు చుంచ వెంకట్లక్ష్మిమహేందర్, ధనసరి సారయ్య, పిసిసి కార్యదర్శి చల్ల నారాయణరెడ్డి, సారంగం, వేణు పాల్గొన్నారు.

## కోమట్లగూడెంలో కొనుగోలు కేంద్రం ప్రారంభం



**గంగారం, మే 10, ప్రభాతవార్త**

మండలంలోని కోమట్లగూడెం శివారు నేర్సుగూడెంలో ఏర్పాటు చేసిన జిసిసి మక్కల కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయాధికారి కిషోర్కుమార్ బుధవారం ప్రారంభించారు. మక్క రైతులు ఈ కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ గిట్టుబాటు ధరలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు గొగ్గెల సుగుణ, ఇర్ప సూరయ్య, జిసిసి సేల్స్మన్ ఈసం స్రవంతి పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



**గంగారం, మే 10, ప్రభాతవార్త**

మండలంలోని దుబ్బగూడెం, మామిడిగూడెం, తాళ్లగుంపు, పూనుగొండ్ల గ్రామాలలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను శ్రీరామకృష్ణ సేవా ట్రస్టు ఆధ్వర య్యంలో బుధవారం పరామర్శించి ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమాల్లో ట్రస్టు చైర్మన్ బాడిశ నాగరమేష్తో పాటు ఆ ట్రస్టు సభ్యులు, బిఆర్ఎస్ నాయకులు ఈసం సమ్మయ్య, చెన్నూరి వెంకటేశ్వర్లు, పెండకట్ల కృష్ణ, దుబ్బగూడెం సర్పంచ్ ఈసం కాంతారావు, బండి వీరస్వామి పాల్గొన్నారు.

# స్మార్ట్ సిటీ పనులు శరవేగంగా పూర్తి చేయండి

### మేయర్‌గుండు సుధారాణి, కలెక్టర్ ఇంచార్జి కమీషనర్ ప్రవీణ్య

### కొత్తవాడ జంక్షన్లో కొండా లక్ష్మణ్ బాపూజి విగ్రహం, మగ్గం ఏర్పాటుకు ఆదేశాలు

### పనుల పురోగతిపై బల్దియా వివిధ విభాగాల అధికారులు, గుత్తేదారులతో సమీక్ష



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:
గ్రేటర్ వరంగల్ పరిధిలో స్మార్ట్ సిటి పథకం కింద చేపడుతున్న అభివృద్ధి పనులను శరవేగంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ జిల్లా కలెక్టర్ ఇంచార్జి జీడబ్ల్యూఎంసీ కమీషనర్ ప్రావీణ్యలు ఆదేశించారు. బుదవారం హన్మకొండలోని కూడా సమావేశ మందిరంలో బల్దియా ఇరిగేషన్, విద్యుత్ కూడా అధికారులు గుత్తేదారులతో వారు నగరంలో స్మార్ట్ సిటి పథకం కింద కొనసాగుతున్న పనులపై సమీక్షించి నాణ్యతతో సకాలంలో పూర్తి చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ సిటి పథకం కింద 948.55 కోట్ల రూపాయలతో 66 అభివృద్ధి పనులను చేపట్టగా అందులో ఇప్పటికే 27 పనులు పూర్తయ్యాయని మిగిలిన వివిధ పురోగ దశలో కొనసాగుతున్నా 39 పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ జులై వరకు పూర్తి చేసేలా అధికారులు గుత్తేదారులు సమన్వయంతో కృషి చేయాలని నగరంలోని జంక్షన్ల అభివృద్ధిలో భాగంగా కొత్తవాడ జంక్షన్లో కూడా లక్ష్మణన బాపూజి విగ్రహం ముగ్గం ఉండేవిధంగా అభివృద్ధి, సుందరీకరణ చేయాలని వారు ఆదేశించారు. వడ్డెపల్లిబండ్ అభివృద్ధి పనులు, భద్రకాళిబండ్ జోన్‌డీ జోన్ ఈ పనుల పురోగతని, ఐదు గ్రాండ్ ఎంట్రెన్స్ ఉర్సు గుట్ట బండ్ అభివృద్ధి ఎఫ్‌ఎస్‌టిపి మరియు ఎస్‌టిపిలు, ట్రాన్స్ఫర్ స్టేషన్లు, ల్యాండ్రో మార్ట్‌లు, ఆర్‌వన్, నుండి ఆర్ 10 స్మార్ట్ సిటి రోడ్లు, ఆర్‌ఇసి నుండి కేయూసి రోడ్డు వరకు ఊర చెరువు, గోపాలపూర్ నుండి ప్రెసిడెంట్ పాఠశాల వరకు అండర్ గ్రాండ్ డాక్ట్ పనులు ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన తదితర కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని కులంకషంగా సమీక్షించి, వేగవంతంగా పూర్తి అయ్యేల సంబంధిత అధికారులు నిత్యం పర్యవేక్షించాలని అన్నారు. రోడ్లు విస్తరణ, నాలాలపై కల్వార్టుల ఏర్పాటు, పనులలో అవరోధాలు ఏర్పడకుండా పట్టణ ప్రణాళిక అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షలో బల్దియా ఎస్‌ఈ ప్రవీణ్‌చంద్ర, స్మార్ట్ సిటీ పీఎంసీ ఆనంద్, ఓలేటి, సిహెచ్‌వో శ్రీనివాసరావు, డిసిపి ప్రకాష్‌రెడ్డి, బల్దియా కూడా, ఇరిగేషన్ ఈఈలు రాజయ్య, సంజయ్‌కుమార్, బీంరావు, అంజనేయులు, బల్దియా కూడా ఇరిగేషన్, విద్యుత్, పట్టణ ప్రణాళిక అధికారులు, వివిధ ఏజెన్సీల గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# కాలువలు లేని కాళోజినగర్

### బిజెపి నాయకుడు రాణా ప్రతాప్‌రెడ్డి

**నర్సంపేట, మే 10, ప్రభాతవార్త**
పట్టణంలోని 15వ వార్డు కాళోజినగర్‌లో హైదరాబాద్ మూసి నదిని తలపిస్తుందని బిజెపి నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి అన్నారు. బుదవారం కాళోజి నగర్‌ను పర్యటించి అక్కడ ఉన్న ప్రజలు సీసీ రోడ్డు, సైడ్ కాలువలు లేవని కాలనీ చుట్టు పక్కల పెద్ద ఎత్తున ఉన్న మురికి గుంతల వలన అనారోగ్యానికి గురి చేసే పందులు, ఈగలు, దోమలు ద్వారా ఇబ్బందులు పడుతున్నామని మంచి నీటి సమస్య కూడా లేదని నర్సంపేట పట్టణంలో జీవిస్తున్నామా లేదా మూసి నదిన జీవిస్తున్నామా అని తమ ఆవేదన వ్యక్తం చేశారు. రాణా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, కమీషనర్, మున్సిపల్ పాలకవర్గం కొంచమైనా కన్నులు తెరిచి కాళోజినగర్‌ను చూసి అక్కడ కావలసిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్‌చేశారు. నర్సంపేట పట్టణ సుందీరకరణ కోసం 100 కోట్లు ఖర్చు చేస్తామని చెప్పడం తప్పా ఏ ఒక్క వెనుకబడిన ఏరియా బాగుపడింది లేదన్నారు. ఇకనైనా ఈ వెనుకబడిన ఏరియాలను పట్టించుకొని అక్కడ కావలసిన మౌళిక సదుపాయాలను కల్పించాలని నియోజకవర్గ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డికి గుర్తు చేశారు. తాను పట్టణ సమస్యలు తెలుసుకోవడానికి వార్డులు తిరుగుతుంటే గిట్టని టిఆర్‌ఎస్ నాయకులు వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నారని లేనిపోనివి సృష్టించడం సరికాదన్నారు. నర్సంపేట పట్టణాన్ని అందమైన పట్టణంగా తీర్చిదిద్దుతామని చెప్పిన అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్కసారి పట్టణంలో వీధులు తరిగి చూస్తే అందమైన పట్టణం ఎక్కడ ఉందో కనబడుతుందన్నారు. తాను ఏ ఒక్క ప్రజాప్రతినిధిని వ్యక్తిగతంగా విమర్శించడం లేదని సమస్యను తెలుసుకోవడం కోసమే వార్డుల పర్యటన చేస్తున్నానన్నారు. ఏ వార్డులో చూసిన సమస్యలు రాజ్యమేలుతున్నాయని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు వార్డులకు పోయి ప్రజా సమస్యలు తెలుసుకుంటే మంచిదన్నారు.





# రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దెదించాలి



**రాయపర్తి, మే 10, ప్రభాతవార్త**
వడ్లతో పత్తిగింజ కొంటామని ఆర్భాటంగా ప్రకటించిన ప్రభుత్వం నేటి వరకు కొనుగోళ్లపై స్పష్టత లేకపోవడంతో తడిచిన ధాన్యం కారణంగా నష్టపోతున్న రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని గద్దె దించాలని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ మంత్రి గుండె విజయరరామారావు అన్నారు. మండలంలోని ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు సెంటర్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దయాకర్‌రావు నియోజకవర్గంలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించకుఒడా బిఆర్‌ఎస్ ఆత్మీయ సభల పేరుతో దావత్‌లు చేస్తూ రైతులను నట్టేట ముంచుతున్నారని అన్నారు. బిజెపి పార్టీ ప్రజా సమస్యలపై ఉద్యమ స్పూర్తితో తెలంగాణ వ్యాప్తంగా పర్యటనలు చేస్తుంటే కేసిఆర్ ప్రభుత్వానికి నిద్రపట్టడం లేదని అన్నారు. అందుకే బిజెపి నాయకులపై మంత్రి దయాకర్‌రావు అవాకులుచివాకులు మాట్లాడుతున్నారని అన్నారు. తడిచిన ధాన్యం ప్రతి గింజను కొంటామని చెప్పిన మంత్రి గంగుల కమలాకర్ మాటలు నీటిమూటలు గానే మిగిలిపోయాయన్నారు. తరుగు పేరుతో ఎక్కువ కిలోల వడ్లను తొలగిస్తూ వ్యాపారస్తులు ప్రభుత్వ సిబ్బందితో కుమ్మక్కయి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు. వడ్ల కేంద్రానికి వచ్చిన ఎలాంటి ధాన్యానికైనా 2060 రూపాయల చొప్పున కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్‌కుమార్, బిజెపి రాష్ట్ర నాయకులు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి పెద్దగాని సోమయ్య, బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, జిల్లా అధికార ప్రతినిధి గడ్డం నరేందర్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్‌కుమార్, బిజెవైఎం జిల్లా కార్యదర్శి రాపాక ప్రశాంత్, బిజెపి జిల్లా నాయకులు సందీప్‌రెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షులు గోరంట్ల ప్రభాకర్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# నిభందన ప్రకారం ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ తయారు చేయాలి



**భూపాలపల్లి, మే10, ప్రభాతవార్త**
జిల్లాలో సింగరేణి సంస్థ భూసేకరణలో భాగంగా ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజిని ఎలాంటి అవకతవకలు లేకుండా తయారు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా సంబందిత అధికారులను ఆదేశించారు. బుధవారం భూపాలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో భూపాలపల్లి మండలంలోని గడ్డిగానిపల్లి సింగరేణి భూసేకరణ, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ, ప్రతిపాదనల ఎంక్వయిరి అమలుపై సంబందిత అధికారులతో సమీక్ష నిర్వహించి రికార్డులు, ఫోటోలు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ గడ్డిగానిపల్లిలో 551 ఇండ్లు ముంపుకు గురవుతున్నాయని అధికారులు రూపోందించిన ప్యాకేజి నిర్ణిత ప్రోఫార్మాలో తయారు చేసిన నివేదికకు సిస్టమ్‌లో ఎంట్రి చేసిన డేట్‌కు అప్లోడ్ చేసిన ఫోటోలకు తేడాలు ఉన్నట్లు గుర్తించారు. గడ్డిగానిపల్లిలో మరో సారి క్షేత్ర స్థాయిలో విచారణ చేపట్టి అర్హులను మాత్రమే ఎంపిక చేయాలని, మరో మూడు రోజులలో ఎటువంటి పోరపాట్లు లేకుండా నివేదిక తయారు చేయాలని, లేని పక్షంలో చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ఎండి ఇక్బాల్, అధికారులు పాల్గొన్నారు.

# జింకురాంతండా వాసికి గుగులోత్ యాకయ్యకి డాక్టరేట్




**రాయపర్తి, మే 10, ప్రభాతవార్త**
రాయపర్తి మండల పరిధిలోని జింకురాం తండా గ్రామానికి చెందిన గుగులోతు స్వామి, జమున దంపతులకు కుమారుడు గుగులోతు యాకయ్యకి ఉస్మానియా విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ అవార్డు ప్రకటిచింది. కాకతీయ విశ్వవిద్యాలయం ఎంకామ్, కామర్స్ విభాగంలో పీజీ చేసిన అనంతరం యాకయ్య యూజీసీ నెట్ జూనియర్ రిజెర్చ్ ఫెలోషిప్(జేఆర్‌ఎఫ్) అసిస్టెంట్ ప్రొఫెసర్‌కు అర్హత సాధించిన సందర్భంగా ఉస్మాని యూనివర్సిటీ కామర్స్ విభాగంలో ప్రొఫెసర్ టి.కృష్ణమూర్తి పర్యవేక్షణలో విస్తృత పరిశోధన చేశారు. ఇందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి డాక్టరేట్ పొందినారు. చదవులో అత్యంత ప్రాధాన్యత కలిని పీహెచ్‌డీ డిగ్రీ వచ్చినందున చాలా సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# మానవత్వం మంట కలిసింది..!

**స్టేషన్‌ఘన్‌పూర్, మే10 ప్రభాతవార్త :**



మానవత్వం మంటకలిసిపోతున్న ఈ రోజుల్లో ఆడపిల్లగా పుట్టడమే ఆ పసిపాపకు శాపమైంది.. పుట్టి మూడు నాలుగు రోజులు కూడా కాలేదు ఇంకా బొడ్డును కూడా తెంపకుండానే ఆడపసికందు నడుముకు చున్నీతో బండను కట్టి రిజర్వాయర్‌లో పడేసిన కసాయి తల్లిదండ్రులున్న ఈ రోజులలో ఆడపిల్లల మనుగడ ఏవిధంగా ఉందో ఈ సంఘటన స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్‌లో బుధవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళ్లితే స్టేషన్‌ఘన్‌పూర్ రిజర్వాయర్ పంపువద్ద నుంచి అటుగా వెళ్లుతున్న ఇద్దరు వ్యక్తులు రిజర్వాయర్‌లో తేలుతున్న పసిపాప మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటన స్థలానికి ఎస్‌ఐ బి.శ్రావణ్‌కుమార్ గౌడ్ సిబ్బందితో కలిసి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించి చూడగా మూడునాలుగు రోజుల క్రితం పుట్టిన ఆడపిల్ల నడుముకు బండరాయి కట్టి ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు రిజర్వాయర్‌లో పడేశారని ఎస్‌ఐ తెలిపారు. పసిపాప మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎంకు తరలించడం జరిగిందని, కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.